# ఉత్కంఠ భరిత పోరులో విజేత మధిర

**-సీనియర్ పై భారీ మెజార్టీ సాధించిన అధ్యక్ష అభ్యర్థి -ప్రధాన కార్యదర్శిగా వీరమణి -పని చేసే వారికి పెద్దపీట వేసిన న్యాయవాదులు**

**గుంటూరు లీగల్, ఏప్రిల్1, ప్రభాతవార్త :** గుంటూరు బార్ అసోసియేషన్‌కు 2026-27 సంవత్సరానికి హోరాహోరీగా జరిగిన ఉత్కంఠభరిత పోరులో సౌమ్యుడు,మృదుస్వభావిగా పేరున్న మధిర నాగేశ్వరరావు భారీ మెజార్టీతో విజయకేతనం ఎగరవేశారు.మంగళవారం జరిగిన ఎన్నికల్లో 2023మంది న్యాయవాదులకు గాను,1608మంది





మాత్రమే తమ ఓటుహక్కు వినియోగించుకున్నారు.ఫలితాలను అర్ధరాత్రి ఒంటిగంట దాటాక ఎన్నికల అధికారిగా వ్యవహరించిన పూర్వ అధ్యక్షుడు యంగలశెట్టి శివ సూర్యనారాయణ ప్రకటించారు.ప్రత్యర్థి,సీనియర్ న్యాయవాది చింతలపాటి వెంకటరామయ్యకు 694ఓట్లు పోలవ్వగా,నాగేశ్వరరావుకు 904ఓట్లు వచ్చాయి. 210ఓట్ల భారీ మెజార్టీతో నాగేశ్వరరావు గెలుపొందారు.మహిళలకు రిజర్వ్ చేసిన ఉపాధ్యక్ష పదవికి బద్దూరి రేవతి(786) ప్రత్యర్థి యేమినీడి లక్ష్మీ శైలజ(752) పై 34ఓట్ల మెజార్టీతో గెలుపొందారు.ప్రధాన కార్యదర్శిగా పలు సేవా కార్యక్రమాల్లో ముందుండే నారదాసు వీరమణిచంద్రబాబు (629) విజయం సాధించారు.ప్రత్యర్థులు యరసాని అజయ్‌కుమార్ 596, పిల్లి శ్యామ్ 357 ఓట్లు సాధించారు.సంయుక్త కార్యదర్శిగా పందిటి ఏసుప్రసాద్ (760),ప్రత్యర్థి కొమ్మినేని చంద్రశేఖర్ (712)పై గెలుపొందారు.కోశాధికారిగా ఆకుల లక్ష్మీ సుజాత (839) గెలుపొందారు.ఆమెపై పోటీచేసిన పి.కామాక్షమ్మకు 707ఓట్లు లభించాయి.గ్రంధాలయ కార్యదర్శిగా పూదోట రాజేష్ లింగం (957) ప్రత్యర్థి రాగిడి కాంతారావు (589)పై 368 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు.సీనియర్ కార్యవర్గ సభ్యులుగా సిద్దా సత్యనారాయణ (844),షేక్ ఫరూక్ (792),ముప్పాళ్ళ సత్యసాయి బాబు (788) గెలుపొందారు.జూనియర్ కార్యవర్గ సభ్యులుగా రాయపూడి శ్రీనివాసరావు (665), తోట నీలగిరి రాజు(596),షేక్ ఇజ్దాని భాష (503) గెలుపొందారు.మహిళా కార్యవర్గ సభ్యురాలుగా కె.ఎస్.లక్ష్మీ తిరుపతమ్మ 119ఓట్ల మెజార్టీతో విజయం కైవశం చేసుకున్నారు.క్రీడలు,సాంస్కృతిక విభాగం కార్యదర్శిగా కుప్పాల హనుమంతరావు,మహిళా న్యాయవాది ప్రతినిధిగా అడపా ఇందిర,సీనియర్ మహిళా ఎగ్జిక్యూటివ్‌గా సింగపోగు బేబి అన్నపూర్ణ ఝాన్సీ ఏకగ్రీవంగా ఎన్నిక య్యారు.

**-అభివృద్ధి కార్యక్రమాలే లక్ష్యంగా...**




న్యాయవాదుల సమస్యల పరిష్కారంతోపాటు బార్ అసోసియేషన్ అభివృద్ధి కార్యక్రమాలు లక్ష్యంగా పనిచేస్తానని నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన మధిర నాగేశ్వరరావు పేర్కొన్నారు.ఎన్నికల ఫలితాలు వెలువడిన వెంటనే ఆయన పూర్వ అధ్యక్షుడు యంగలశెట్టి శివ సూర్యనారాయణ నుండి బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా నాగేశ్వరరావు మాట్లాడుతూ రాబోయే రోజుల్లో గుంటూరులో కొత్త కోర్టుల ఏర్పాటుతోపాటు,పలు నూతన భవనాల నిర్మాణం చేపట్టనున్నారని అన్నింటికి సహకారం ఉంటుందని వివరించారు.

**-ప్రధాన న్యాయమూర్తిని కలిసిన నూతన కార్యవర్గం**

నూతనంగా ఎన్నికైన కార్యవర్గం,అధ్యక్షుడు మధిర నాగేశ్వరరావు ఆధ్వర్యంలో బుధవారం సాయంత్రం జిల్లా ప్రధాన న్యాయమూర్తి బి.సాయి కళ్యాణ్ చక్రవర్తిని మర్యాదపూర్వకంగా కలిశారు.గుంటూరులో బార్,బెంచ్ సత్సంబంధాలు కలిగి ఉందని,మరింత సహకరించాలని న్యాయమూర్తి కోరారు.త్వరలో నూతనంగా మరో ఫ్యామిలీ కోర్టు ఏర్పాటు కానుందని,కొత్త కోర్టులకు అదనపు భవనాలు నిర్మాణం జరగబోతుందని ఈ సందర్భంగా కార్యవర్గానికి తెలిపారు.కేసుల పరిష్కారంలో న్యాయవాదుల పాత్ర కూటా ముఖ్యమైందని,లోక్ అదాలత్ వంటి అంశాలకు స్పందించాలని ప్రధాన న్యాయమూర్తి కళ్యాణ్ చక్రవర్తి సూచించారు.

# క్రమశిక్షణతో కూడిన విద్యతో విజయం సొంతం

## సినీ దర్శకులు బోయపాటి

**వట్టిచెరుకూరు, ఏప్రియల్ 1, ప్రభాతవార్త :** క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించడం ద్వారా ఉజ్వల భవిష్యత్తు విద్యార్థులకు ఉంటుందని భారతీయ సినీ దర్శకులు, రచయిత బోయపాటి శ్రీనివాస్ పేర్కొన్నారు. మండల పరిధిలోని విజనంపాడు గ్రామ వద్దనున్న కిట్స్




ఇంజనీరింగ్ కళాశాలలో బుధవారం కిట్స్ యువ 2కె26 వేడుకలు ఘనంగా ముగిసాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గుంటూరు పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే మహమ్మద్ నజీర్ అహ్మద్, గౌరవ అతిథిగా ఆంధ్రప్రదేశ్ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ అనిమిని రవి నాయుడు, సినీ దర్శకులు బోయపాటి శ్రీనివాస్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఆత్మవిశ్వాసంతో ఇష్టంతో విద్యను కొనసాగించాలని, విద్యలో రాణించాలంటే సానుకూల దృక్పథం కలిగి ఉండాలన్నారు. మంచిగా చదువుకొని, గురువులకు, తల్లిదండ్రులకు, కళాశాలకు మంచి పేరు తీసుకురావాలని విద్యార్థులకు సూచించారు. విద్య విద్యార్థుల కెరీర్‌కు గేట్ వే వంటిదని, కెరీర్ ప్లాన్ చేసుకొని అధ్యయనంలో ముందుకు సాగాలని విద్యార్థులకు ఇచ్చే సలహాలు పాటించాలన్నారు. సాంకేతిక విద్య ద్వారా నైపుణ్యాభివృద్ధిని పెంచుకొని దేశాభివృద్ధికి తోడ్పడాలని తెలియజేశారు. విద్యతో పాటు క్రీడలు, సాంస్కృతిక అంశాలలో కూడా చురుకుగా పాల్గొనాలని వివరించారు. కళాశాలకు చెందిన క్రీడాకారులు జాతీయ స్థాయిలో గుర్తింపు పొందేందుకు కళాశాల యాజమాన్యం తీసుకుంటున్న చర్యలను అభినందించారు.




**కళాశాలలో సందడి చేసిన హీరో, హీరోయిన్లు..**

తిమ్మరాజు పల్లె టీవీ మూవీ హీరో సాయి తేజ్, హీరోయిన్ వేద జలంధర్, రాయలసీమ మూవీ హీరో కార్తీక్ జయంత్, హీరోయిన్ శ్రీ కళాశాలలో సందడి చేసి విద్యార్థులను అలరించాశారు. త్వరలో ఈ సినిమాలు విడుదలవుతాయని వీటిని విజయవంతం చేయాలని హీరోలు విద్యార్థులను కోరారు. ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో దాగి దాగివున్న నైపుణ్యాలను వెతికి తీయటానికి అవకాశం ఉంతుందని, ఈ కార్యక్రమాల్లో విద్యార్థులు పాల్గొని తమ ప్రతిభను చూపాలని సూచించారు. హీరో హీరోయిన్లు డైలాగులతో విద్యార్థినీ విద్యార్థులు కేరింతలు కొట్టారు.

కళాశాల చైర్మన్ కోయి సుబ్బారావు మాట్లాడుతూ కిట్స్ యువ 2కె26 వేడుకలను విజయవంతంగా నిర్వహించిన విద్యార్థులను అభినందించారు. విద్యతో పాటు అన్ని రంగాల్లో పోటీతత్వాన్ని పెంపొందించుకున్నప్పుడే ఉత్తమ ఫలితాలు సాధించగలరని వివరించారు. క్రీడ, సాంస్కృతిక మరియు సాంకేతిక విభాగాల్లో గెలుపొందిన విద్యార్థులకు నగదు బహుమతులతో పాటు ప్రశంసా పత్రాలు అందజేశారు. అనంతరం అతిథులను కళాశాల యాజమాన్యం శాలువా, మెమెంటోలతో ఘనంగా సత్కరించింది. కార్యక్రమంలో కళాశాల సెక్రెటరీ కోయి శేఖర్, ప్రిన్సిపల్ డాక్టర్ పి బాబు, డైరెక్టర్ కె హరిబాబు, కిట్స్ యువ 26 కన్వీనర్ ప్రొఫెసర్ బసవేశ్వర రావు, కో కన్వీనర్ ఆర్. రమేష్, డాక్టర్ ఎం. పూర్ణ కిషోర్, వివిధ శాఖల హెచ్‌ఓడి లు, అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది, వివిధ కళాశాలల నుండి హాజరైన విద్యార్థినీ విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల్లో త్రాగునీటి సమస్య తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలి : ఎమ్మెల్యే రామాంజనేయులు

వట్టిచెరుకూరు, ఏప్రిల్ 1, ప్రభాతవార్త : ప్రత్తిపాడు నియోజకవర్గం ఐదు మండలాల్లోని గ్రామాల్లో వేసవికాలం తీవ్రత దృష్ట్యా త్రాగునీటి సమస్య తలెత్తకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని స్థానిక ఎమ్మెల్యే, పబ్లిక్ అకౌంట్స్ కమిటీ సభ్యులు డాక్టర్ బూర్ల రామాంజనేయులు సంబంధిత



అధికారులను, ప్రజా ప్రతినిధులను ఆదేశించారు. ప్రత్తిపాడు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బుధవారం వేసవి కాలం తీవ్రత దృష్ట్యా నియోజకవర్గంలోని త్రాగునీటి సమస్యలు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకొను నిమిత్తం ఐదు మండలాల ప్రజా ప్రతినిధులతో, అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే రామాంజనేయులు మాట్లాడుతూ..నియోజకవర్గ ప్రజలకు త్రాగు నీటి సమస్య తలెత్తకుండా చూస్తామన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు నియోజకవర్గంలోని ప్రజలకు త్రాగునీటి సమస్య రాకూడదనే లక్ష్యంతో పనిచేస్తున్నట్లు వివరించారు. ప్రజలకు నాణ్యమైన త్రాగునీరు అందించేందుకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని చెప్పారు. తాగునీటి ఎద్దడిని సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు అధికారులు ముందస్తు చర్యలు తీసుకున్నారని తెలియజేశారు. కాకుమాను, వట్టిచెరుకూరు మండలాల్లో తాగునీటికి ఎటువంటి ఇబ్బందులు లేవని, ప్రత్తిపాడు మండలంలో ప్రత్తిపాడు, తిక్కిరెడ్డిపాలెం, గనికపూడి గ్రామాల్లో చెరువులను నీటితో నింపాల్సి ఉందని పేర్కొన్నారు.

పెదనందిపాడు మండలంలో పెదనందిపాడు, పుసులూరు, గిరిజవోలు ,అబ్బినేనిగుంట పాలెం చెరువులను సకాలంలో మంచినీటితో నింపాలని అధికారులను ఆదేశించారు. పెదపలకలూరులో రెండు బోర్లు అవసరమని అధికారుల సూచన మేరకు ఏర్పాటు చేస్తామన్నారు.తాత్కాలికంగా బోర్లను ఏర్పాటు చేస్తున్నామని అమృత్ 2 పథకం ద్వారా తాగునీటికి శాశ్వత పరిష్కారం చూపుతామని చెప్పారు. ప్రస్తుత వేసవి కాలంలో నీటి కొరతను దృష్టిలో ఉంచుకొని, సంబంధిత శాఖాధికారులు సమగ్ర ప్రణాళికలు రూపొందించి అమలు చేయడం జరుగుతుందని వెల్లడించారు. ముఖ్యంగా గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాలలో తాగునీటి సరఫరాను మెరుగుపరచడానికి పైపులైన్ వ్యవస్థలు, కొత్త బోర్‌వెల్ లు, నీటి శుద్ధి కేంద్రాలు ఏర్పాటు చేయబడుతున్నాయని, ప్రతి ఇంటికి శుభ్రమైన తాగునీరు అందించడమే ప్రభుత్వ లక్ష్య మన్నారు. మరమ్మతులకు గురైన పైపులైన్ పనులు వేగవంతం చేయడం, నీటి నాణ్యతపై నిరంతర పరీక్షలు వంటివి అధికారులను ఇప్పటికే ఆదేశించినట్లు తెలిపారు..నీటి సరఫరా వ్యవస్థను మెరుగుపరచడం మరియు ప్రజలందరికీ నాణ్యమైన త్రాగునీటిను అందించడమే ప్రధాన లక్ష్యంగా పనిచేస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో ప్రతిపాడు నియోజకవర్గంలో మీడియా సెల్ అధ్యక్షులు గింజుపల్లి వెంకటేశ్వరరావు, వట్టిచెరుకూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మర్రి సాంబశివరావు, ప్రత్తిపాడు మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ నార్నె బాబు, గుంటూరు రూరల్ మండల టిడిపి అధ్యక్షులు మల్లేశ్వరరావు, ఆర్డబ్ల్యూఎస్ డీఈ వి.రమేష్, ప్రత్తిపాడు, గుంటూరు రూరల్, వట్టిచెరుకూరు మండల ఎంపీడీవోలు శివపార్వతి, బండి శ్రీనివాసరావు, జ్యోతి, కాకుమాను, వట్టిచెరుకూరు, గుంటూరు రూరల్ మండల ఆర్డబ్ల్యూఎస్ ఏఈలు బి.రమేష్, వెంకటేశ్వరరావు, కూటమి నాయకులు, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# పడమర బైపాస్ పై చినకాకాని వద్ద ఫ్లైఓవర్ నిర్మించాలి

**-అప్పుడే ప్రమాదాలకు అడ్డుకట్ట!..-మంగళగిరి మండల ప్రయాణికుల సంక్షేమ సంఘం కార్యదర్శి నన్నపనేని నాగేశ్వరరావు.**

**మంగళగిరి, ఏప్రిల్ 1, ప్రభాతవార్త :** అధికారుల అనాలోచిత చర్యల వలన మంగళగిరి మండలం చినకాకాని వద్ద పడమర బైపాస్ పై రోడ్డు ప్రమాదాలు జరిగి ప్రజల ప్రాణాలు గాలిలో కలిసిపోతున్నాయని మంగళగిరి మండల ప్రయాణికుల సంక్షేమ సంఘం కార్యదర్శి నన్నపనేని నాగేశ్వరరావు అన్నారు. ఈ సందర్భంగా ఆయన బుధవారం మాట్లాడుతూ,గత 15 ఏళ్ల క్రితం పడమర బైపాస్ నిర్మాణం ప్రారంభమైన సమయంలో ఇక్కడ ఫ్లై ఓవర్ నిర్మిస్తేనే ప్రమాదాలను అరికట్టేందుకు వీలుంటుందని తాను సూచించినట్లు చెప్పారు. నిర్మాణం పూర్తయ్యాక చూద్దాంలే అని ఆరోజు చెప్పారని తెలిపారు. బైపాస్ నిర్మాణం పూర్తయ్యాక చినకాకాని వద్ద పడమర బైపాస్, తూర్పు బైపాస్ అనుసంధానం అయ్యే ప్రాంతంలో ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని, దీని వలన ప్రజలు తమ ప్రాణాలు కోల్పోతున్నారని, అనేక మంది తీవ్రంగా గాయాల బారిన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దేవరపల్లి నుంచి కొవ్వూరు చేరుకునే హైవేపై ఉన్న తరహాలో ఫ్లై ఓవర్ నిర్మించాలని సూచించారు. లేదంటే ప్రమాదాలు ఆగే పరిస్థితి ఉండదని తెలిపారు. ఫ్లై ఓవర్ నిర్మాణం దిశగా చర్యలు తీసుకుని ప్రమాదాలకు అడ్డుకట్ట వేయాలని ఆయన కోరారు.



# జూదం ఆడిన ఏఆర్ కానిస్టేబుల్ సస్పెన్షన్

**గుంటూరు క్రైమ్,ఏప్రిల్1,ప్రభాతవార్త:** గుంటూరు జిల్లా ఏఆర్‌కు చెందిన ఏఆర్ పీసీ నెం. 4649 అసోది శివ నాగరాజు రెడ్డి విధుల్లో ఉండగా అనుచిత ప్రవర్తనకు పాల్పడిన ఘటనలో, జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ ఆయనను తక్షణ ప్రభావంతో సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.వివరాల ప్రకారం అసోది శివ నాగరాజు రెడ్డి గుంటూరు నగరంలోని కొరిటపాడు, 3వ లైన్ పరిధిలోని ఒక ఇంట్లో"కోత ముక్క" పేరుతో జూదం ఆడుతూ, పందెం డబ్బుతో పాల్గొన్న సమయంలో అరండల్‌పేట్ పోలీసులచే అరెస్ట్ చేయబడ్డారు. ఈ ఘటనపై అరండల్‌పేట్ పోలీస్ స్టేషన్‌లో ఆంధ్రప్రదేశ్ గేమింగ్ చట్టం సెక్షన్ 3 4 కింద కేసు నమోదు చేయబడింది.అదనంగా, ఈ చర్య ద్వారా ఏపీసీఎస్ (కండక్ట్) రూల్స్, 1964లోని రూల్ 3 ఉల్లంఘన జరిగినట్లు గుర్తించారు.ఈ నేపథ్యంలో, క్రమశిక్షణా చర్యగా అసోది శివ నాగరాజు రెడ్డిని తక్షణ ప్రభావంతో సస్పెండ్ చేయడమే కాకుండా, ఈ ఘటనపై సమగ్ర విచారణకు ఆదేశాలు జారీ చేయబడినవి.పోలీస్ సిబ్బంది విధుల్లో క్రమశిక్షణతో,బాధ్యతాయుతంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని,ఎవరైనా ఇందుకు విరుద్ధంగా ప్రవర్తించిన పక్షంలో శాఖాపరమైన కఠిన చర్యలు తీసుకోబడతాయని జిల్లా ఎస్పీ హెచ్చరించారు.

# చందోలులో వైభవంగా శ్రీ లింగోద్భవ స్వామివారి కల్యాణం!

**పిట్టలవానిపాలెం.ఏప్రిల్ 1,ప్రభాతవార్త:** ఆధ్యాత్మికతకు నిలయమైన చందోలు గ్రామం బుధవారం శివనామస్మరణతో మారుమోగింది. స్థానిక శ్రీ లింగోద్భవ స్వామి వారి దేవస్థానంలో వార్షిక కల్యాణ మహోత్సవాలు అశేష భక్తజన సందోహం మధ్య శాస్త్రోక్తంగా జరిగాయి. ఉత్సవాల్లో భాగంగా నాలుగో రోజు స్వామివారికి కమనీయంగా ఎదుర్కోలు ఉత్సవం నిర్వహించి, అనంతరం వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య కల్యాణ తంతును వైభవంగా పూర్తి చేశారు.



శిలా మండపంలో వేడుక:గత 40 ఏళ్లుగా ఆలయ ముఖ మండపంలో జరుగుతున్న కల్యాణ వేడుకను, ఈ ఏడాది నూతనంగా నిర్మించిన కృష్ణశిలా కల్యాణ మండపంలో నిర్వహించడం విశేషమని ఆలయ ఈవో నరసింహామూర్తి తెలిపారు. పాత మండపం భిన్నం కావడంతో నిలిచిపోయిన ఈ సంప్రదాయాన్ని, శిల్ప శాస్త్ర ప్రకారం పునర్నిర్మించి తిరిగి ప్రారంభించామన్నారు. దేవాదాయ శాఖ నుండి రూ. 52.50 లక్షల గ్రాంట్, విజయవాడ ఖివేగా జ్యువెలర్స్‌ఖీ వారి రూ. 10 లక్షల విరాళం, దేవస్థానం మార్జిన్ మనీ రూ. 17.50 లక్షలతో మొత్తం రూ. 80 లక్షల అంచనా వ్యయంతో కల్యాణ మండపం, వాహనశాల, యాగశాల, ఫ్లోరింగ్ పనులు పూర్తి చేశామని వివరించారు.ధర్మకర్తల మండలి కృషి:ట్రస్ట్ బోర్డు చైర్మన్ పరిమి సాయిబాబు మాట్లాడుతూ, స్వామివారి అనుగ్రహంతో 40 ఏళ్ల నాటి కల నెరవేరిందన్నారు. భిన్నమైన పాత మండపం స్థానంలో అత్యంత సుందరమైన నూతన శిలా మండపాన్ని నిర్మించి, అక్కడే ఈ ఏడాది కల్యాణం జరిపించడం తమ అదృష్టమన్నారు. భక్తులందరికీ అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామని, సహకరించిన దాతలకు కృతజ్ఞతలు తెలిపారు.మురిసిపోయిన భక్తజనం:కల్యాణంలో పాల్గొని స్వామివారికి తలంబ్రాలు సమర్పించిన జిల్లా వైద్యాధికారిణి డాక్టర్ విజయమ్మ మాట్లాడుతూ.. స్వామివారి కల్యాణ సేవలో పాల్గొనడం పూర్వజన్మ సుకృతమన్నారు. ఆలయ ప్రాంగణంలో భక్తులకు ఇబ్బంది కలగకుండా కమిటీ వారు చేసిన ఏర్పాట్లు అభినందనీయమని కొనియాడారు. ఆధ్యాత్మిక చింతనతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందని పేర్కొన్నారు.ఎండ తీవ్రత దృష్ట్యా భక్తుల కోసం హెల్త్ డిపార్ట్ మెంట్ ఆధ్వర్యంలో మెడికల్ క్యాంప్, చల్లని మంచినీరు, మజ్జిగ సౌకర్యాలు కల్పించినట్లు ఈవో తెలిపారు. తీర్థప్రసాదాల పంపిణీలో ఎక్కడా అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకున్నామన్నారు. ఆలయ అర్చకులు దండిభట్ల వెంకట సుబ్రహ్మణ్యం స్వామివారి ఉత్సవ మూర్తులకు వెండి కిరీటాలను సమర్పించారు. ఈ వేడుకలో ట్రస్ట్ బోర్డు సభ్యులు కొత్తమాకు ధనలక్ష్మి, ఉండవల్లి శ్రీమన్నారాయణ మరియు వేలాదిమంది భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు.

# ఎన్‌టిఆర్ భరోసా పింఛన్లు పంపిణీ

**నిజాంపట్నం, ఏప్రిల్ 1, ప్రభాతవార్త:** ప్రభుత్వం పేద బడుగు బలహీనవర్గాల ప్రజలకు అందిస్తున్న ఎన్‌టిఆర్ భరోసా వృద్ధాప్య, వితంతు,



వికలాంగ, ఒంటరి మహిళల, మత్స్యకార, గీతకార్మికులకు అందిస్తున్న పింఛన్లు పేదల జీవితాలకు భరోసా అని జడ్‌పిటిసి సభ్యుడు నర్రా సుబ్బయ్య, ఎంపిడిఓ నాగలక్ష్మీలు అన్నారు. బుధవారం మండల కేంద్రమైన నిజాంపట్నంలో, వివిధ గ్రామాలలో ఎన్‌టిఆర్ భరోసా పింఛన్లను వారు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లక్షల



మంది పేదల ఒకటవ తారీఖు ఎప్పుడు వస్తుందా తమ ఖర్చులకు ప్రభుత్వం ఆర్థిక సహాయం అందిస్తుందా అని ఎదురు చూస్తుంటారని తెలిపారు. పేదల అభ్యున్నతికి పాటుపడే ప్రభుత్వం కూటమి ప్రభుత్వం అన్నారు. ఈ కార్యక్రమంలో తెదెపా నాయకులు ఖాదర్‌బాబు, నర్రా సుందరయ్య, నక్కల పోలిరాజు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ అధిష్టానం తీరు నచ్చకే రాజీనామా : మోపిదేవి

**రేపల్లె, ఏప్రిల్ 1, ప్రభాతవార్త:** మూడు దశాబ్దాలుగా కాంగ్రెస్ పార్టీలో కొనసాగినప్పటికీ పార్టీ అధిష్టాన వర్గం లోపాల వలన రేపల్లె నియోజకవర్గ ఇన్‌ఛార్జి పదవికి రాజీనామా చేసి పార్టీని వీడాల్సి వచ్చిందని ప్రముఖ



వ్యాపారవేత్త మోపిదేవి శ్రీనివాసరావు స్పష్టం చేశారు.బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎందరో నాయకులకు, ప్రజాప్రతినిధులకు గుర్తింపు తెచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీదే అన్నారు.దివంగత నేత వైఎస్ రాజశేఖరరెడ్డి సిఎంగా ఉన్నంత కాలం పార్టీ పరిస్థితి సజావుగానే ఉందన్నారు.పేద,బడుగు,బలహీన వర్గాల సంక్షేమం వైఎస్ పాలనలో సాధ్యపడిందన్నారు.వైద్యం అందుబాటులో ఉండేదన్నారు.అటువంటి కుటుంబం నుంచి పిసిసి అధ్యక్షురాలిగా వైఎస్ షర్మిలా రెడ్డి వచ్చిన దగ్గర నుంచి కూటమి పార్టీలతో చేతులుకలిపి వైఎస్ రాజశేఖరరెడ్డి కుటుంబాన్ని బదనాం చేయడం ఆందోళనకరమన్నారు.షర్మిలా రెడ్డి విధానాలు నచ్చకపోవడంతో కాంగ్రెస్ పార్టీని వీడుతున్నానని మోపిదేవి శ్రీనివాసరావు ప్రకటించారు.కూటమి పార్టీల నాయకులు సైతం పొత్తులతోనే తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిందన్నారు.కమ్యూనిస్టు పార్టీలు సైతం చంద్రబాబును నమ్మవద్దని ప్రకటించాయన్నారు.కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా బిజెపితో పొత్తుపెట్టుకుని పోటీపడే అభ్యర్థులు కనిపించని విధంగా చేసిన ఘనత చంద్రబాబుదేనని అన్నారు.జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్‌తో 2014లో అధికారంలోకి వచ్చాక పవన్‌కళ్యాణ్ పట్ల చులకనభావనతో చంద్రబాబు వ్యవహరించారని ఆయన గుర్తు చేశారు.మరలా అధికారంలోకి వచ్చేందుకు పవన్‌కళ్యాణ్‌తోనే చంద్రబాబు చేతులు కలిపారన్నారు.ఇటువంటి పరిస్థితులలో కాపు సామాజిక వర్గాన్ని బాధిస్తున్నదన్నారు.రాజశేఖరరెడ్డి కుటుంబంపై జనసేన పార్టీ బురదచల్లడం భావ్యం కాదన్నారు.పవన్‌కు సిఎం ఆలోచన లేదని చంద్రబాబును సిఎంను చేసేందుకే పనిచేస్తున్నాడని ఆనాడే చెప్పానని మోపిదేవి పేర్కొన్నారు.ఆయా రాజకీయ పార్టీలకు సంబంధించిన పరిస్థితులను బేరీజు వేసుకుని వైఎస్ కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు నిర్ణయం తీసుకున్నానని చెప్పారు.వంగవీటి మోహనరంగా,వైఎస్ రాజశేఖరరెడ్డి ఆశయాల సాధన కోసం వైఎస్ జగన్మోహనరెడ్డి పనిచేస్తున్నారని చెప్పారు.2029 ఎన్నికలలో వైఎస్ జగన్మోహనరెడ్డిని సిఎంను చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు,కూటమి ప్రభుత్వ కంబంధహస్తాల నుంచి బయటపడాలన్నారు.పోలీస్‌లను ఉపయోగించుకుని కూటమి పాలకులు ఇబ్బందులు పెడుతున్నారని ఆయన గుర్తుచేశారు.ఈ కార్యక్రమంలో మోపిదేవి శ్రీనివాసరావు అనుచరులు,బేతపూడి కోటేశ్వరరావు,రెడ్డి శంకర్,ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# కారుణ్య నియామకంతో విధుల్లో చేరిన సుమంత్

**వట్టిచెరుకూరు, ఏప్రిల్ 1, ప్రభాతవార్త :** కారుణ్య నియామకంతో కాకుమాను సుమంత్ జూనియర్ అసిస్టెంట్ గా బుధవారం విధుల్లో చేరారు.




గారపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు, యుటిఎఫ్ నాయకులు హనుమంతరావు మాట్లాడుతూ..కాకుమాను సదాశివరావు అనే ఉపాధ్యాయుడు పల్నాడు జిల్లా సత్తెనపల్లి మండలం గుడిపూడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్ ఇంగ్లీష్ ఉపాధ్యాయునిగా విధులు నిర్వహించేవాడు. ఉపాధ్యాయ వృత్తిలో కొనసాగుతూ కోవిడ్2020 సమయంలో మృతి చెందినట్లు చెప్పారు. అప్పటి వైసిపి ప్రభుత్వం సదాశివరావు కుటుంబానికి న్యాయం చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఉపాధ్యాయుడు సదాశివరావు మృతిచెందినప్పటినుండి వారి కుమారునకు కారుణ్య నియామకంనకు సంబంధించి ఉద్యోగము ఇవ్వమని ఐదు సంవత్సరాలు పోరాడినట్లు వెల్లడించారు. యుటిఎఫ్ పోరాటంలో భాగంగా కూటమి ప్రభుత్వంలో మృతుడు ఉపాధ్యాయుడు కుమారుడు కాకుమాను సుమంత్ కు జూనియర్ అసిస్టెంట్ గా విధుల్లో కొనసాగే విధంగా ఉత్తర్వులు జారీ అయ్యాయని పేర్కొన్నారు. ఈ ఉత్తర్వులతో గుంటూరు జిల్లా, ప్రత్తిపాడు నియోజకవర్గం, వట్టిచెరుకూరు మండలంలోని గారపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం జూనియర్ అసిస్టెంట్ గా విధుల్లో చేరినట్లు చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా 520 మంది ఉపాధ్యాయులు వివిధ అనారోగ్య సమస్యలతో మృతి చెందారని వారందరికీ కూటమి ప్రభుత్వం కారుణ్య నియామకాల ద్వారా ఉద్యోగ అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా జూనియర్ అసిస్టెంట్ సుమంత్ కుటుంబ సభ్యులు ప్రభుత్వానికి, యుటిఎఫ్ సంఘ నేతలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# పెదవడ్లపూడి గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ

**మంగళగిరి, ఏప్రిల్ 1, ప్రభాతవార్త :** పెదవడ్లపూడి గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ జరిగింది.ఈ కార్యక్రమం లో ఆంధ్రప్రదేశ్ విద్యా, సంక్షేమం మౌలిక వసతుల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ ఎస్ రాజశేఖర్,



మంగళగిరి మార్కెట్ యార్డ్ చైర్మన్ జవ్వాది కిరణ్ చంద్,గ్రామ పార్టీ అధ్యక్షులు యేళ్ళ శివరామయ్య, మాదల రమేష్ బాబు, అన్నె చంద్రశేఖర్,వేంకటేశ్వరమ్మ, కొప్పాక ఓంకార్, కంచర్ల బుల్లబ్బాయ్, బొర్రా శ్రీకాంత్, కొండపల్లి కిషోర్,షేక్ జానీ తదితరులు పాల్గొని పెన్షన్లు పంపిణీ చేశారు.

# సామాజిక పింఛన్ల పంపిణీ


**చిలకలూరిపేట, ఏప్రిల్1, ప్రభాతవార్త:** సిఎం చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రతినెల 1 వ తారీఖున ఇస్తున్న సామాజిక పింఛన్లు పంపిణీ కార్యక్రమం చేపట్టారు. తెదేపా రాష్ట్ర కార్యదర్శి నాతాని ఉమామహేశ్వరరావు , సచివాలయ సిబ్బంది మాధవి, మాజీ కౌన్సిలర్ జంగా సుజాత , పట్టణ మహిళా కార్యదర్శి యాదాల సుజాత, ఇంటూరి నాగేశ్వరరావు, గారు, రంగారావు, మహాలక్ష్మమ్మ , లక్ష్మీసాంబ్రాజ్యమ్మ, రామారావు, బ్రహ్మాచారి, షేక్ సుభాని,కనపర్తి వెంకటేశ్వర్లు,రామయ్య,మంగు అప్పారావు ,వెంకట్రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా కల్పించాలి

**గుంటూరు విద్య ఏప్రిల్ 1 ప్రభాతవార్త :** భారతదేశంలోని దళిత క్రైస్తవుల అందరికి ఎస్సీ హోదా కల్పించాలని అవసరమైతే భారత రాజ్యాంగంలోని సంబంధిత అంశాలను సవరణ చేయాలని స్వర్ణాంధ్ర ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు ఏసుబాబు మాదిగ కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ప్రజా ప్రయోజనాల కోసం భారత రాజ్యాంగాన్ని ఎన్నోసార్లు సవరణ చేశారని దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా కల్పించే అంశంలో రాజ్యాంగ సవరణ ఎందుకు చేయకూడదని ఈ సందర్భంగా సందేహాన్ని వ్యక్తం చేశారు. ఇటీవల సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు దళిత క్రైస్తవులలో పెద్ద చర్చి నీ అంశముగా మారిందని మతం మారినంత మాత్రాన కుల వివక్షత పోదని ప్రజాప్రతినిధులు ఈ విషయాన్ని గమనించి దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. బౌద్ధ, హిందూ, సిక్కు మతాలకు మాత్రమే భారత రాజ్యాంగం ఎస్సీ హోదా కల్పించిందని దళిత క్రైస్తవులకు మాత్రం ఈ విషయంలో అన్యాయం జరిగిందని ఈ సామాజిక సాంఘిక సమస్య దళిత క్రైస్తవంలో స్వాతంత్రం వచ్చినప్పటి నుండి ఉందని దీనిని సామాజిక కోణంలో పరిశీలించి రాజ్యాంగ సవరణ ద్వారా సమస్యల పరిష్కరించాల్సిన అవసరం ఉందని ఏసుబాబు మాదిగ ఈ సందర్భంగా తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. మతం అనేది విశ్వాసానికి సంబంధించిందని కులం అనేది పుట్టుకతోనే ఉంటుందని ఈ అంశాలను పరిగణలోకి తీసుకొని దళిత క్రైస్తవులకు తగు విధముగా న్యాయం చేయాలని ఏసుబాబు మాదిగ కోరారు.



# పల్నాడు జిల్లా వార్త





## వినుకొండ వ్యవసాయ ఏడీఏ కార్యాలయంలో అధికారుల నిర్లక్ష్యం

**వినుకొండ,ఏప్రిల్1,ప్రభాతవార్త:** వినుకొండ నియోజకవర్గస్థాయి వ్యవసాయ శాఖ ప్రభుత్వ కార్యాలయంలో జరుగుతున్న నిర్వాకం,నిర్లక్ష్యం,



బాధ్యతారాహిత్యం హద్దులు దాటిందని స్థానిక రైతులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రైతుల సమస్యలు పరిష్కరించాల్సిన అధికారులు విధుల పట్ల పూర్తిగా విఫలమై ప్రభుత్వ వ్యవస్థను హాస్యాస్పదంగా మార్చుతున్నారని మండిపడుతున్నారు.వినుకొండ మార్కెట్ యార్డ్ ఆవరణలోని సహాయ వ్యవసాయ సంచాలకుల కార్యాలయంలో ఓ అధికారి కార్యాలయ పనివేళల్లోనే బహిరంగంగా నిద్రపోతూ ఉండటం చూసి రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ జీతాలు తీసుకుంటూ ప్రజలకు సేవ చేయాల్సిన అధికారి విధులను పక్కనబెట్టి నిద్రపోవడం తీవ్ర నిర్లక్ష్య వైఖరికనిదర్శనమని రైతులు మండిపడుతున్నారు. గతంలో కూడా ఇదే కార్యాలయంలో వ్యవసాయ విస్తరణ అధికారి (ఏఈవో) నిద్రపోతూ రైతుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించినా ఉన్నతాధికారులు ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం వల్లే సిబ్బంది తీరు మారలేదని ఆరోపణలు వస్తున్నాయి. రైతులు తమ సమస్యల పరిష్కారం కోసం కార్యాలయాలకు వస్తే బాధ్యత లేకుండా అధికారులు వ్యవహరిస్తున్నారు. నిపై జిల్లా వ్యవసాయ శాఖ ఉన్నతాధికారులు వెంటనే స్పందించి సంబంధిత అధికారిపై కఠిన చర్యలు తీసుకుని కార్యాలయాల్లో క్రమశిక్షణ పునరుద్ధరించాలని వినుకొండ నియోజకవర్గ రైతులు కోరుతున్నారు.

## పేదల ముఖాల్లో చిరునవ్వు చూడటమే కూటమి ప్రభుత్వ ధ్యేయం

### మార్కెట్ యార్డు చైర్మన్ మీసాల మురళీకృష్ణ యాదవ్

**నూజెండ్ల,ఏప్రిల్1,ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ల పంపిణీ



కార్యక్రమం మండల పరిధిలోని తలార్లపల్లె పంచాయతీలో బుధవారం పండుగ వాతావరణంలో జరిగింది. వినుకొండ మార్కెట్ యార్డు చైర్మన్ మీసాల మురళీకృష్ణ యాదవ్ ముఖ్య అతిథిగా హాజరై నూతనంగా మంజూరైన వితంతు పెన్షన్లను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాజకీయాలకు అతీతంగా కేవలం అర్హతే ప్రామాణికంగా ప్రతి పేదవాడికి సంక్షేమ ఫలాలు అందిస్తున్నట్లు తెలిపారు. గతంలో పెన్షన్ల కోసం ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి ఉండేదని నేడు ఇంటి వద్దకే గౌరవప్రదంగా ఆర్థిక సాయం అందుతోందని గుర్తు చేశారు. వృద్ధులు,దివ్యాంగులు,వితంతువుల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని స్పష్టం చేశారు. నెల మొదటి రోజే పెన్షన్ అందడంతో వృద్ధులు ఆనందం వ్యక్తం చేస్తూ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. చీఫ్‌విప్,ఎమ్మెల్యే జీ.వీ ఆంజనేయులు వినుకొండ నియోజకవర్గ అభివృద్దే ధ్యేయంగా పనిచేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ గ్రామఅధ్యక్షులు గుడిపూడి ఏసురత్నం,సీనియర్ నాయకులు మాదాల ఎలమంద,బైలడుగు తులసారావు,కిష్టం నాగమల్లేశ్వరరావు,మీసాల కిట్టయ్య,చెవుల పాపారావు యాదవ్,గుర్రపు నాయుడుపాలెం గ్రామ పార్టీ అధ్యక్షులు కొత్తపల్లి రవి,ఎస్సీ నాయకులు ఆదామ్ భాగ్యరావు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు


## రొంపిచర్లలో ఆర్డిఓ ఆకస్మిక తనిఖీ

**రొంపిచర్ల, ఏప్రిల్ 1ప్రభాతవార్త :** మండల కేంద్రమైన రొంపిచర్లలోలోని గ్రామ సచివాలయాన్ని బుధవారం ఆర్డీఓ బాలకృష్ణ ఆకస్మిక తనిఖీ చేశారు. గ్రామ సచివాలయంలో సిబ్బంది పనితీరు, ప్రజలకు అందిస్తున్న సేవలపై ఆరా తీశారు. అదే విధంగా వాట్సాప్ సేవలపై సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్బంగా ఆర్డిఓ మాట్లాడుతూ సచివాలయానికి వచ్చే ప్రజలకు మెరుగైన సేవలు అందించాలన్నారు. విధులలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజల నుండి ఎటువంటి ఫిర్యాదులు రాకుండా పని చేయాలని సూచించారు. పని తీరులో లోపాలు ఉంటే సహించనని చెప్పారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ బి.నిర్మల, విఆర్ఓ యువరాజ్, గ్రామ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



## రాజధాని అమరావతిని ఒక్క అంగుళం కూడా కదపలేరు : యాగంటి

**మాచర్ల, ఏప్రిల్ 1, ప్రభాతవార్త:** అమరావతి బిల్లు పార్లమెంటులో ఆమోదంపై తెదేపా సీనియర్ నాయకులు యాగంటి మల్లికార్జునరావు



మాట్లాడుతూ రాజధాని అమరావతిని ఎవరూ ఒక్క అంగుళం కూడా కదపలేరని మాజీ సీఎం జగన్‌ను ఉద్దేశించి అన్నారు. ఇకపై పులివెందుల ఎమ్మెల్యే అమరావతితో మూడు ముక్కలాట ఆడలేరని, ఊసరవెల్లిలా రంగులు మార్చలేరని ఎద్దేవా చేశారు. మూడు రాజధానులు అని చెప్పి ఏ ఒక్క ప్రాంతాన్ని కూడా అభివృద్ధి చేయకుండా, రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారన్నారు. రాజధాని కోసం 33000 ఎకరాలు ఉచితంగా ఇచ్చిన ఘనత రైతు సోదరులదన్నారు. కులాలు, మతాలకు అతీతంగా ప్రతిఒక్కరూ అమరావతి రాజధాని కోసం 1631 రోజులు ఉద్యమం చేసి, గిన్నిస్ బుక్‌లో కూడా ఉద్యమం నమోదయిందన్నారు. అమరావతి కోసం భూములు త్యాగం చేసిన రైతులకు అభినందనలు తెలిపారు. రాజధానిగా అమరావతిని నిర్ణయిస్తూ అసెంబ్లీ చేసిన ఏకగ్రీవ తీర్మానానికి చట్టబద్ధత కల్పించే అమరావతి బిల్లు పార్లమెంటులో ప్రవేశపెట్టి ఆమోదించడం కోట్లాది ప్రజలు గర్వించదగ్గ సందర్భమని, కేంద్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు.

## సామాజిక పింఛన్లతో పేదకుటుంబాలకు ఆసరా

**కారంపూడి, ఏప్రిల్ 1, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సామాజిక పింఛన్లతో పేద కుటుంబాలకు ఎంతో ఆసరాగా నిలుస్తుందని కారంపూడి పట్టణ మాజీ అధ్యక్షులు కటికల బాలకృష్ణ అన్నారు. మండలంలోని గ్రామ పంచాయతీల్లో సచివాలయ సిబ్బంది ఇంటింటికీ తిరిగి ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ చేశారు. మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఆదేశాల మేరకు కారంపూడిలోని ఎన్టీఆర్ బీసీ కాలనీలో పింఛన్ల పంపిణీలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నడూ లేని విధంగా పింఛన్లను లబ్ధిదారులకు అందజేస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో అధికారులు పాల్గొన్నారు.



## మహంకాళి అమ్మవారి ఆలయ నిర్మాణానికి విరాళం

నకరికల్లు, ఏప్రిల్ 1 ప్రభాతవార్త : : మండలంలోని ఇస్సప్పాలెం గ్రామం నందు గల మహంకాళి అమ్మవారి నూతన ఆలయ నిర్మాణం నిమిత్తం నరసరావుపేట వాస్తవ్యులు రాయిడి.బ్రాహ్మయ్య ధర్మపత్ని వెంకట లక్ష్మి కుమార్తె సాయి నవ్యత రూ.1,00,00000 లు ఆలయ ఈవో నలబోతు. మాధవిదేవికి అందజేశారు. ఈవో మాధవిదేవి మాట్లాడుతూ అమ్మవారి నూతన ఆలయ నిర్మాణానికి విరాళాలు ఇచ్చేందుకు భక్తులు ముందుకు రావాలన్నారు. విరాళం అందజేసిన దాతలకు ఆదాయపు పన్ను మినహాయింపు ఉంటుందన్నారు. విరాళం అందజేసిన దాతలకు అమ్మవారి తీర్థ ప్రసాదాలను అందించారు.ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ బండ్లమూరి చంద్రశేఖర్, ఆలయ అర్చకులు పాల్గొన్నారు.



## అమరావతి రాజధాని చట్టబద్ధత చారిత్రాత్మకం : చీఫ్‌విప్ జీవీ

**వినుకొండ,ఏప్రిల్1,ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి అమరావతిని ఏకైక రాజధానిగా చట్టబద్ధత కల్పించడం ఒక మహత్తర చారిత్రాత్మక నిర్ణయమని ప్రభుత్వ చీఫ్‌విప్ జి.వి.ఆంజనేయులు తెలిపారు. ఈ నిర్ణయం కేవలం పరిపాలనా పరమైనది మాత్రమే కాకుండా, రాష్ట్ర ప్రజల ఆకాంక్షలకు, ముఖ్యంగా రైతుల త్యాగానికి లభించిన గౌరవప్రదమైన గుర్తింపని ఆయన స్పష్టం చేశారు. అమరావతి నిర్మాణానికి దృఢమైన మద్దతు అందించిన ప్రధాని నరేంద్ర మోదీ,రాష్ట్ర అభివృద్ధికి అంకితభావంతో కృషి చేస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు,ప్రజల సంకల్పానికి ప్రతినిధిగా నిలుస్తున్న ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కు జి.వి.ఆంజనేయులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. అమరావతి ఒక రాజధాని నగరం మాత్రమే కాకుండా భారతీయ సంస్కృతి చరిత్ర నాగరికతకు ప్రతీకగా నిలిచే మహానగరంగా రూపుదిద్దుకుంటుందని ఆయన అన్నారు. 29 గ్రామాలకు చెందిన రైతులు స్వచ్ఛందంగా వేల ఎకరాల భూమిని సమర్పించడం ప్రపంచంలోనే అరుదైన ఉదాహరణగా నిలిచిందని కొనియాడారు. రైతుల త్యాగం,మహిళల దీక్ష,ప్రజల నమ్మకం ఈ మూడు అమరావతి నిర్మాణానికి అజేయమైన పునాదులుగా నిలిచాయని ఆయన వివరించారు. ఈ మహత్తర యజ్ఞానికి కేంద్రం,రాష్ట్రం కలసి ముందుకు సాగు తున్నాయని,ముఖ్యంగా ప్రధాని మోదీ ప్రోత్సాహం, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దూరదృష్టి,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నిబద్ధత,యువనేత నారా లోకేష్ కృషి అమరావతి అభివృద్ధికి దోహదం చేశాయని ప్రశంసించారు.



## జిల్లాలో 2.70 లక్షల మందికి పెన్షన్ ద్వారా లబ్ధి : కలెక్టర్, ఎమ్మెల్యే

**రొంపిచర్ల, ఏప్రిల్ 1,ప్రభాతవార్త :** జిల్లా వ్యాప్తంగా ప్రతి నెల 2,70,000 పైన ఎన్టీఆర్ భరోసా పెన్షన్ ద్వారా లబ్ధి పొందుతున్నారని జిల్లా కలెక్టర్ కృత్తిక శుక్లా తెలిపారు. పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో భాగంగా బుధవారం రొంపిచర్ల మండలం బుచ్చిపాపన్న వారి పాలెంలో జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా విస్తృతంగా పర్యటించారు. తొలుత ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో స్థానిక నరసరావుపేట ఎమ్మెల్యే అరవిందబాబుతో కలసి జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్బంగా జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా మాట్లాడుతూ, ప్రజల ముంగిటికే ప్రభుత్వం అనే నినాదం నిజం చేస్తూ, ప్రతి నెల ఇంటింటికీ పెన్షన్ పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. స్వయంగా జిల్లా కలెక్టర్ లబ్దిదారులకు పెన్షన్ లు అందించి వారి యోగ క్షేమాలు తెలుసుకున్నారు. అనంతరం సామాన్యులను బంగారు కుటుంబాలుగా మార్చే దిశగా ప్రభుత్వం చేపట్టిన పి4 కార్యక్రమం ద్వారా రొంపిచర్ల మండలం బుచ్చిపాపన్న వారి పాలెంలో నూతనంగా ఆధునీకరించి పునఃప్రారంభించిన అంగన్వాడీ కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్బంగా మార్గదర్శి వడ్లముడి కిషోర్ ను జిల్లా కలెక్టర్ అభినందించారు. ఈ కార్యక్రమం ద్వారా సుమారు 50 మంది పిల్లలకి లబ్ధి చేకూరుతుందన్నారు. కిచెన్ మరియు టాయిలెట్లను ఆధునీకరించారని అన్నారు. అలాగే మరింత మంది ప్రోత్సాహకులు ముందుకు రావాలని జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు. గ్రామంలో పశువైద్య శిబిరాన్ని పరిశీలించి, అధికారులకు పలు సూచనలు చేసారు. బాలికల ఆరోగ్య భద్రతకు నిర్వహిస్తున్న హెచ్ పివీ వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని పరిశీలించారు. జిల్లాలో వినూత్నంగా ఏర్పాటు చేసిన స్వర్ణ గ్రామ ఆరోగ్య దర్శిని కార్యక్రమం ద్వారా ప్రతి నెల గ్రామ సభలు నిర్వహించి ప్రజల ఆరోగ్యం పై ప్రత్యేక శ్రద్ద పెట్టలన్నారు. అలాగే ఈ నెల 9వ తేదిన ఈ గ్రామంలోనే స్వర్ణ గ్రామ ఆరోగ్య దర్శిని నిర్వహిస్తామన్నారు. ఈ సందర్బంగా మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసారు. విద్యార్థులను పలు ప్రశ్నలు అడిగి సమాధానం తెలుసుకున్నారు. వారితో కలిసి మధ్యాహ్న భోజనం చేసారు. వేసవి దృష్ట్యా అన్ని పాఠశాలల్లో ప్రతి గంటకు వాటర్ బెల్ ఏర్పటు చేయాలని తెలిపారు. గ్రామాల్లో చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని తెలిపారు. నాణ్యత ప్రమాణాలపై దృష్టి సారించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరావు, ఆర్డివో బాలకృష్ణ, ఐ.సి.డి.యస్ పిడి ఉమాదేవి, డిఈవో రామారావు, తదితరులు పాల్గొన్నారు.



## ఇంటింటికీ వెళ్లి అర్హులైన లబ్దిదారులకు పింఛన్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే కన్నా

**సత్తెనపల్లి, ఏప్రిల్ 1, ప్రభాతవార్త:** ఇంటి ఇంటికి వెళ్లి వృద్ధులకు దివ్యాంగులకు అర్హులైన లబ్ధిదారులకు పెన్షన్లు పంపిణీ కార్యక్రమాన్ని బుధవారం ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ ప్రారంభించారు. నియోజకవర్గం లో ఉదయాన్నే ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ జరిగింది. ఈసందర్భంగా ఎమ్మెల్యే కన్నా మాట్లాడుతూ, అర్హులైన ప్రతి ఒక్కరికి పెన్షన్ లు అందిస్తున్నామని పెద్దఎత్తున ప్రజలకు సంక్షేమం అందిస్తున్న ఏకైక రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ అని అన్నారు. ప్రజలకు అభివృద్ధి తో కూడిన సూపరి పాలన అందిస్తున్నామన్నారు. పేదల సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని, ఎన్టీఆర్ భరోసా పెన్షన్ ద్వారా లక్షలాది మంది నిరుపేదలకు ఆర్థిక భరోసా లభిస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సూచనల మేరకు సత్తెనపల్లి రూరల్ మండలం నందిగామ గ్రామం నందు ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు ఇంటి ఇంటికి వెళ్లి పంపిణీ చేశారు. సత్తెనపల్లి రూరల్ మండలం నందిగామ గ్రామం మరియు గుడిపూడి గ్రామం నందు మాతృశ్రీ అచ్చమాంబ పుల్లయ్య స్వామి వారి తిరునాళ్ల సందర్భంగా దేవాలయాలను సందర్శించి ప్రత్యేక పూజల్లో కన్నా పాల్గొన్నారు.



## పురాతన శివాల పున:నిర్మాణానికి నిధులు మంజూరు

**యడ్లపాడు, ఏప్రిల్ 1, ప్రభాతవార్త :** మండల పరిధిలోని కొండవీడు పోర్టు నందు వేంచేసి ఉన్న శివాలయాల నిర్మాణ పనులను దేవాదాయ ధర్మాదాయ శాఖ చీఫ్ ఇంజనీర్ జివిఆర్ శేఖర్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ చిడి పోతు శ్రీనివాసులు



మరియు ఆర్కియాలజీ డిపార్ట్మెంట్ వారితో కలసి బుధవారం పరిశీలించడం అయినది. శివాలయం పునర్నిర్మాణం కొరకు దేవాదాయ ధర్మాదాయ శాఖ నుండి 50లక్షలు నిధులు ఆర్కియాలజీ డిపార్ట్మెంట్ వారికి ఇవ్వడం జరిగినది. శివాలయం పునర్నిర్మాణం సంబంధించిన పనులను త్వరితగతిన మొదలు పెట్టవలెనని చీఫ్ ఇంజనీర్ ఆర్కియాలజీ డిపార్ట్మెంట్ వారికి తెలియజేయటం జరిగిందన్నారు.

## అగ్ని ప్రమాదాల పై అవగాహన

**నరసరావుపేట టౌన్, ఏప్రిల్ 1, ప్రభాతవార్త :** స్థానిక హోండా షోరూమ్ నందు బుధవారం అగ్నిమాపక అధికారి ఎం. శ్రీనివాసరావు ఆధ్వర్యంలోఅగ్ని ప్రమాదాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా అగ్నిమాపక సిబ్బంది నిత్యం జరుగుతున్న ద్విచక్ర వాహనముల అగ్ని ప్రమాదాల దృష్ట్యా సిఓ 2, డీసీపీ, ఫోమ్ ఎక్స్‌టింగిషర్స్ ఉపయోగించి మంటలు ఆర్పే విధానాన్ని వివరించారు. ప్రమాదాలు జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను తెలియజేశారు. అగ్నిప్రమాదాలు జరిగినపుడు ఏ విధముగా రక్షించుకోవాలో తెలియజేశారు. ముందస్తు చర్యలు, జాగ్రత్తలతోనే ఆస్తి ప్రాణ నష్టం రక్షించుకోగలుగుతామని వివరించారు. అగ్ని ప్రమాదాలు చోటు చేసుకున్న సమయంలో ఏ విధంగా అక్కడున్న వారిని కాపాడాలో డెమో చేసి చూపారు.కార్యక్రమంలో ఫైర్ సిబ్బంది, హోండా షోరూం సిబ్బంది పాల్గొన్నారు.



## అభివృద్ధి పథంలో బుచ్చిపాపన్నపాలెం

### -కలెక్టర్ కృతిక శుక్లా,ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ

**నరసరావుపేట, ఏప్రిల్ 1 ప్రభాతవార్త :** రొంపిచర్ల మండలం బుచ్చిపాపన్నపాలెం గ్రామంలో పల్నాడు జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా, శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద బాబు పర్యటించి, పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు.గ్రామంలో నూతనంగా నిర్మించిన అంగన్‌వాడీ కేంద్రాన్ని వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ కృతిక శుక్లా, ఎమ్మెల్యేలు తమ హోదాను పక్కన పెట్టి, సామాన్యులుగా చిన్నారుల చెంత నేలపై కూర్చున్నారు., వారితో ఆత్మీయంగా ముచ్చటించారు.అంగన్‌వాడీల్లో నాణ్యమైన పౌష్టికాహారం, విద్యా ప్రమాణాల అమలుపై వారు ప్రత్యేక శ్రద్ధ కనబరిచారు.ఎన్టీఆర్ భరోసాఖి పథకం ద్వారా లబ్ధిదారులకు పింఛన్లను కలెక్టర్, ఎమ్మెల్యే స్వయంగా పంపిణీ చేశారు. ప్రతి పేదవాడి ఇంటికి సంక్షేమ ఫలాలు చేరాలన్నదే ప్రభుత్వ ఆశయమన్నారు.డాక్టర్ చదలవాడ అరవింద బాబు పునరుద్ఘాటించారు. నిరంతరం ప్రజల కోసం పరితపించే ఎమ్మెల్యే చొరవను గ్రామస్తులు కొనియాడారు. గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలను సందర్శించిన కలెక్టర్, ఎమ్మెల్యే విద్యార్థుల విద్యా ప్రమాణాలను పరిశీలించారు. భావి భారత పౌరులుగా ఎదగాలని విద్యార్థులను ప్రోత్సహిస్తూ, పాఠశాలలో మౌలిక సదుపాయాల కల్పనకు అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.ఒకే వేదికపై కార్యదక్షత కలిగిన కలెక్టర్, నిబద్ధత కలిగిన ఎమ్మెల్యే పాల్గొనడంతో బుచ్చిపాపన్నపాలెంలో పండుగ వాతావరణం నెలకొంది.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర వైద్య విభాగం ఉపాధ్యక్షులు డాక్టర్ కడియాల వెంకటేశ్వరరావు,మార్కెట్ యార్డ్ చైర్మన్ మొండితోక రామారావు, మొండితోక రాణి, నాయకులు, అధికారులు మరియు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేశారు.

## నేతన్నలకు కూటమి ప్రభుత్వం చేయూత: ఎమ్మెల్యే కన్నా

**సత్తెనపల్లి, ఏప్రిల్ 1, ప్రభాతవార్త:** సత్తెనపల్లి పట్టణం 19వ వార్డు సుందరయ్య కాలనీ నందు కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించినటువంటి చేనేత మగ్గాల వారికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్ 'కార్యక్రమం ప్రారంభించారు. ఎమ్మెల్యే



కన్నా ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈసందర్భంగా చేనేత కార్మికుల ఇంటి దగ్గరకు వెళ్లి కరపత్రాలను ఆయన పంపిణీ చేశారు. "కూటమి ప్రభుత్వ ప్రోత్సాహంతో ఏపీ చేనేత రంగం అభివృద్ధి పథంలో దూసుకెళుతోందని తెలిపారు.మగ్గంపై నేసే నేతన్నలకు 200 యూనిట్లు, పవర్ లూమ్ మగ్గాల నేతన్నలకు 500 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందజేయబోతున్నామన్నారు. ఈ పథకం ద్వారా ఏడాదికి మగ్గం నేతన్నలకు రూ.8,640లు, మర మగ్గం నేతన్నలకు రూ.21,600లు ఆదా అవుతుందని తెలిపారు. కూటమి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలతో ఆప్కో షో రూమ్ ల్లో అమ్మకాలు పెరిగాయన్నారు.

## మగ్గాలకు ఉచిత విద్యుత్తు.. కొత్త వెలుగుల దిశగా నేతన్నల భవిష్యత్ : ప్రత్తిపాటి

**చిలకలూరిపేట, ఏప్రిల్ 1, ప్రభాతవార్త:** నేతన్నల జీవితాల్లో కూటమి ప్రభుత్వం కొత్త వెలుగులు నింపిందని, హ్యాండ్ లూమ్స్ కు (చేతి మగ్గాలు) నెలకు 200 యూనిట్లు, పవర్ లూమ్స్ (మరమగ్గాలు) కు నెలకు 500 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తామన్న యువగళం హామీని మంత్రి నారా లోకేశ్ నెరవేర్చారని, ఈ నిర్ణయంతో రాష్ట్రంలోని



1.05 లక్షల చేనేత కుటుంబాలకు లబ్ధి కలగనుందని ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు పేర్కొన్నారు. చేనేత కార్మికులకు ఉచిత విద్యుత్ అందిస్తూ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపై హర్షం వ్యక్తం చేస్తూ, స్థానిక నేతన్నలు బుధవారం పట్టణంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక సభలో ప్రత్తిపాటి మాట్లాడారు.ఆర్థిక భారం తగ్గడంతో పాటు.. సాంప్రదాయ చేనేతకు ఊతం చంద్రబాబు నాయకత్వంలోని కూటమిప్రభుత్వ తీసుకున్న ఈ నిర్ణయంతో చేనేత కార్మికులకు ఆర్థిక భారం తగ్గుతుందని ప్రత్తిపాటి చెప్పారు. నెలకు 200 యూనిట్లు, 500 యూనిట్ల ఉచిత విద్యుత్ వ్యయం తగ్గినందున కార్మికులు పనితీరు మెరుగుపడుతుందన్నారు. ముఖ్యంగా సాంప్రదాయ చేనేత వర్గాలకు ఈ నిర్ణయం ఊతంగా నిలుస్తుందన్నారు. నేతన్నల సంక్షేమమే కూటమిప్రభుత్వ లక్ష్యం.. నియోజకవర్గంలో చేతి మగ్గాలు 93 వేలుంటే, పవర్ లూమ్స్ 11,458 వరకు ఉన్నాయని, చేతి మగ్గాలకు 200 యూనిట్లు, పవర్ లూమ్స్ కు 500యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ను ప్రభుత్వం అందిస్తోందన్నారు. నేతన్నల సంక్షేమమే లక్ష్యంగా కూటమిప్రభుత్వం వారికి రాయితీపై రుణాలు, యాంత్రీకరణ పరికరాలను కూడా సమకూరుస్తోందన్నారు. ఉచిత విద్యుత్ పొందడానికి అర్హత ఉన్న నేతన్నలు తమ వివరాలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, ప్రయోజనాలు పొందవచ్చని ప్రత్తిపాటి సూచించారు. మగ్గాలకు ఉచిత విద్యుత్ అందించాలన్న ప్రభుత్వ నిర్ణయంపై నేతకుటుంబాల్లో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయన్నారు. కార్యక్రమంలో టీడీపీ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ కరిముల్లా, మున్సిపల్ మాజీ చైర్మన్ షేక్ రఫాని, పట్టణ అధ్యక్షులు పఠాన్ సమాధ్ ఖాన్, మండల అధ్యక్షులు జవ్వాజి మధన్ మోహన్,పట్టణ ప్రధాన కార్యదర్శి మద్దుమాల రవి, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ పిల్లి కోటేశ్వరరావు, బీజేపీ నాయకులు మల్లెల శివనాగేశ్వరరావు, టీడీపీ రాష్ట్ర నాయకులు ఇనగంటి జగదీష్, క్లస్టర్ ఇంచార్జీలు మద్దిబోయిన శివ, గంజి శ్రీనివాసరావు, బేరింగ్ మోలాలి, మున్సిపల్ కమిషనర్ పతి శ్రీహరి, మున్సిపల్ మాజీ కౌన్సిలర్లు, టీడీపీ, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీచక్ర సిమెంట్ ఫ్యాక్టరీ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు

**కారంపూడి, ఏప్రిల్ 1, ప్రభాతవార్త:** శ్రీచక్ర సిమెంటు ఫ్యాక్టరీ ఆధ్వర్యంలో మెయిన్ రోడ్డు పక్కన



చలివేంద్రం ఏర్పాటు చేసినట్లు ఫ్యాక్టరీ ప్లాంట్ ఇన్‌ఛార్జి వి.రాజేంద్రప్రసాద్ తెలిపారు. పరిసర ప్రాంత ప్రజలకు, కారంపూడి మెయిన్ రోడ్డుపై వెళ్లే ప్రయాణికులకు చల్లని మజ్జిగ, మంచినీరు పంపిణీ చేసేందుకు చలివేంద్రం ప్రారంభించినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో వివిధ విభాగాధిపతులు, కార్మికులు, శ్రీనరసింహపురి పరిసర ప్రాంత ప్రజలు పాల్గొన్నారు.

# బాపట్ల జిల్లా వార్త



## వైభవంగా శ్రీ వేణుగోపాలస్వామి కల్యాణం

**నిజాంపట్నం, ఏప్రిల్ 1, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన నిజాంపట్నంలో వేంచేసియున్న శ్రీ వేణుగోపాలస్వామి కల్యాణ మహోత్సవం మంగళవారం రాత్రి అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ పురోహితులు, అర్చకస్వాములు స్వామి, అమ్మవార్లను ప్రత్యేకంగా పూలమాలలతో శోభాయమానంగా అలంకరించారు. ప్రత్యేక పూజాది కార్యక్రమాలను, కల్యాణ మహోత్సవాన్ని నిర్వహించారు. వందలాది మంది భక్తులు స్వామివారి కల్యాణ మహోత్సవంలో పాల్గొన్నారు. తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఆలయాన్ని విద్యుత్ దీపాలతో అలంకరించారు.



## పదోన్నతి పొందిన ఉద్యోగులకు సత్కారం

**రేపల్లె, ఏప్రిల్ 1, ప్రభాతవార్త:** పట్టణ విద్యుత్ సెక్షన్ కార్యాలయంలో లైన్‌మెన్‌గా విధులను నిర్వహిస్తున్న మోహనరావు బుధవారం జూనియర్ ఇంజనీర్‌గా కన్వర్షన్‌పై రేపల్లె రూరల్ సెక్షన్ కార్యాలయంలో బాధ్యతలు చేపట్టారు. రేపల్లె సబ్ డివిజన్‌లో సీనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్న ఆంజనేయులు రేపల్లె పట్టణ సెక్షన్ కార్యాలయంలో జూనియర్ ఇంజనీర్‌గా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా వీరిని రిటైర్డ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు పఠాన్ బాబావలి, భాస్కరరావు, కె.నరసింహారావు తదితరులు సత్కరించారు. ఈ కార్యక్రమంలో రేపల్లె పట్టణ సెక్షన్ ఏఇ మొల్ల కోటేశ్వరరావు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ప్రాణం మీదికి వస్తేనే హెల్మెట్ గుర్తొస్తుందా?

**శిరోరక్ష ప్రాణరక్షకు శ్రీకారం చుట్టిన జిల్లా ఎస్పీ**

**బాపట్లలో పోలీసుల భారీ ద్విచక్ర వాహన ర్యాలీ**

**ఏప్రిల్ 15 వరకు అవగాహన.. 16 నుంచి కొరడా!**

**ప్రభుత్వ ఉద్యోగులకు హెల్మెట్ తప్పనిసరి**

**త్వరలో నో హెల్మెట్ నో ఫ్యూయల్ విధానం**

**బాపట్ల, ఏప్రిల్ 1. ప్రభాతవార్త:** "బైక్ ఉంటే సరిపోదు.. తల మీద హెల్మెట్ ఉండాల్సిందే! అది చలానా నుంచి తప్పించుకోవడానికి కాదు.. మీ ప్రాణాన్ని కాపాడుకోవడానికి" అని జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్ స్పష్టం చేశారు. బాపట్ల జిల్లాలో రోడ్డు ప్రమాదాల మరణాలను అరికట్టడమే లక్ష్యంగా ఆయన ఖశిరోరక్ష ప్రాణరక్షఖ అనే వినూత్న కార్యక్రమానికి గురువారం శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయం నుంచి అంబేద్కర్ విగ్రహం వరకు 150 మంది పోలీసులతో నిర్వహించిన భారీ ద్విచక్ర వాహన ర్యాలీలో ఎస్పీ స్వయంగా హెల్మెట్ ధరించి పాల్గొని వాహనదారుల్లో చైతన్యం నింపారు.

**ముందుగా మన నుంచే మార్పు రావాలి:**

ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ సమాజానికి ఆదర్శంగా నిలవాల్సిన బాధ్యత ప్రభుత్వ ఉద్యోగులపై ఉందన్నారు. "పోలీసులతో పాటు అన్ని ప్రభుత్వ శాఖల ఉద్యోగులు,



అవుట్‌సోర్సింగ్ సిబ్బంది విధులకు వచ్చేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలన్నారు. మనం పాటిస్తేనే ప్రజలకు చెప్పే హక్కు ఉంటుందన్నారు. ఏప్రిల్ 15వ తేదీ వరకు జిల్లావ్యాప్తంగా హెల్మెట్ ఆవశ్యకతపై విస్తృత అవగాహన కల్పిస్తామని, ఆలోపు వాహనదారులు హెల్మెట్లు సమకూర్చుకోవాలని సూచించారు.

**ఏప్రిల్ 16 నుంచి నిబంధనలు కఠినం:**

అవగాహన గడువు ముగిసిన తర్వాత, అంటే ఏప్రిల్ 16 నుంచి జిల్లా కేంద్రంలో హెల్మెట్ నిబంధనలను అత్యంత కఠినంగా అమలు చేస్తామని ఎస్పీ హెచ్చరించారు. హెల్మెట్ లేని వాహనదారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవడంతో పాటు భారీ జరిమానాలు విధిస్తామన్నారు.

**హెల్మెట్ లేకపోతే పెట్రోల్ కష్టమే!**

త్వరలోనే జిల్లాలో ఖనో హెల్మెట్ నో ఫ్యూయల్ఖ నిబంధనను తీసుకురాబోతున్నట్లు ఎస్పీ వెల్లడించారు. హెల్మెట్ లేని వాహనదారులకు పెట్రోల్ బంకుల్లో ఇంధనం పోయకుండా చర్యలు తీసుకుంటామన్నారు, దీనిపై త్వరలోనే పెట్రోల్ బంక్ యజమానులతో సమావేశం నిర్వహిస్తామన్నారు.

**కుటుంబాలను రోడ్డున పడేయకండి:**

రోడ్డు ప్రమాదాల్లో మరణిస్తున్న వారిలో ఎక్కువ



శాతం యువతే ఉంటున్నారని ఎస్పీ ఆవేదన వ్యక్తం చేశారు. "ఒక్క తల గాయం ఒక నిండు ప్రాణాన్ని తీస్తుంది.. ఆ కుటుంబం మొత్తాన్ని రోడ్డున పడేస్తుంది. జరిమానాల కోసం కాకుండా, మీ కుటుంబం కోసం హెల్మెట్ ధరించండి అని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా రవాణా అధికారి టి.కె. పరంధామారెడ్డి, డిఎస్పీ పి. జగదీష్ నాయక్, ఎంవీఐ డి.వి. రంగారావు, పలువురు సీఐలు, ఎస్ఐలు మరియు భారీ సంఖ్యలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## చేనేత కార్మికుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం : ఎమ్మెల్యే ఆనందబాబు

**భట్టిప్రోలు(రేపల్లె), ఏప్రిల్ 1, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని చేనేత కార్మికుల సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని మాజీ మంత్రి, వేమూరు శాసనసభ్యుడు నక్కా ఆనందబాబు స్పష్టం చేశారు. బుధవారం భట్టి ప్రోలు మండలంలోని ఐలవరం పద్మశాలీయ కళ్యాణ మండపంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉచిత విద్యుత్ పథకం నేతన్నలకు మేలు చేస్తుందని చెప్పారు. చేనేత మగ్గాలకు 200 యూనిట్లు, పవర్‌లూమ్స్‌కు 500 యూనిట్లు ఉచిత విద్యుత్ పొందే సదుపాయాన్ని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్నదన్నారు. రాష్ట్రంలోని 93 వేల చేనేత కుటుంబాలకు 11,488 మరమగ్గాల కేంద్రాలకు ఉచిత విద్యుత్ పథకం వర్తిస్తుందని తెలిపారు. అర్హులైన ప్రతి చేనేత కుటుంబానికి సంవత్సరానికి రూ.8640, మరమగ్గాల కేంద్రానికి రూ.21,600 వంతున ఆర్థిక ప్రయోజనం చేకూరుతుందని ఆయన వెల్లడించారు. చేనేతలకు ఉచిత విద్యుత్ పథకం వలన రూ.150 కోట్లు బడ్జెట్ విడుదల చేయడం జరిగిందన్నారు. పెండింగ్ విద్యుత్ బిల్లుల భారాన్ని తగ్గించినందున చేనేత కార్మిక కుటుంబాల ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుందని నక్కా ఆనందబాబు



చెప్పారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి తూనుగుంట్ల సాయిబాబా, చేనేత కార్మిక నాయకులు మాచర్ల నాగరాజు, దీపాల శివప్రసాద్, శేషుబాబు, బి.మల్లికార్జునరావు, జొన్నాదుల వెంకటేశ్వరరావు, పి.డి.శివకుమార్, వి.జగన్నాధరావు, వి.కోటేశ్వరరావు, కూటమి పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు ఎన్టీఆర్ భరోసాతో ప్రయోజనం

**భట్టి ప్రోలు(రేపల్లె), ఏప్రిల్ 1, ప్రభాతవార్త:** రాష్ట్రంలో సామాజిక, వృద్ధాప్య, వికలాంగ పెన్షన్ల పంపిణీలో భాగంగా ప్రభుత్వం అమలు చేస్తున్న ఎన్టీఆర్ భరోసా కార్యక్రమం ప్రయోజనకరంగా మారిందని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి తూనుగుంట్ల సాయిబాబా చెప్పారు. బుధవారం భట్టి ప్రోలులోని వివిధ వార్డులలో లబ్ధిదారులకు పెన్షన్లను పంపిణీ చేసిన సాయిబాబా మాట్లాడుతూ వృద్ధుల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రణాళికాబద్ధమైన చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీల ప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు. మండలంలోని అద్దేపల్లి, వెల్లటూరు, ఐలవరం, కోనేటిపురం, సూరేపల్లి, వేమవరం, పల్లెకోన, రాచూరు, ఆళ్ళమూడి, పెదపులివర్రు, ఓలేరు, వరికూటివారిపాలెం, కన్నెగంటి వారిపాలెం, పెదపులివర్రు, పెసర్లంక, పెదలంక, చింతమోటు, వెల్లటూరు తదితర గ్రామాలలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్‌లను తెలుగుదేశం పార్టీ నాయకులు పంపిణీ చేశారు.



# ఇవి లేబర్ కోడ్లు కాదు.. కార్మికుల మెడకు ఉరితాడ్లు!

**బీజేపీ సర్కార్ తీరుపై సీఐటీయూ నిప్పులు**

**బాపట్ల, ఏప్రిల్ 1, ప్రభాతవార్త:** కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్లు కార్మికుల పాలిట శాపాలని, ఇవి లేబర్




కోడ్లు కాదు.. కార్మికుల మెడకు బిగించిన ఉరితాడ్లని సీఐటీయూ జిల్లా నాయకులు సిహెచ్. గంగయ్య తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. కేంద్ర కార్మిక సంఘాల పిలుపు మేరకు బుధవారం బాపట్ల సెంటర్‌లో ఏప్రిల్ 1ని ఖబ్లాక్ డేఖ (చీకటి రోజు) గా పరిగణిస్తూ సీఐటీయూ ఆధ్వర్యంలో భారీ నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా గంగయ్య మాట్లాడుతూ, కార్మికులను వేతన బానిసలుగా మార్చేందుకే కేంద్రం ఈ ప్రమాదకరమైన కోడ్లను అమల్లోకి తెస్తోందని విమర్శించారు. నేటి నుండి ఈ చట్టాలు ప్రారంభం కావడం కార్మిక లోకానికి చీకటి రోజని ఆవేదన వ్యక్తం చేశారు. దశాబ్దాల పోరాటాల ఫలితంగా సాధించుకున్న 8 గంటల పని దినం రద్దవుతుందన్నారు, పని గంటలు పెరగడం వల్ల కార్మికులపై తీవ్ర పనిభారం పడుతుందన్నారు. పని ఒత్తిడి పెరిగి కార్మికులు అనారోగ్యం పాలయ్యే ప్రమాదం ఉందని, తద్వారా వారి కుటుంబాలు రోడ్డున పడతాయని హెచ్చరించారు. ఉద్యోగ భద్రత నామమాత్రంగా మారుతుందని, యాజమాన్యాల చేతుల్లో కార్మికులు కట్టుబానిసలుగా మారక తప్పదని ఆందోళన వ్యక్తం చేశారు. తక్షణమే ఈ నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేసి, పాత కార్మిక చట్టాలను పునరుద్ధరించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ఆర్టీసి ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ బాపట్ల జిల్లా కార్యదర్శి బి. తిరుమలరెడ్డి, నాయకులు కె. నాగేశ్వరరావు, పి. కొండయ్య, కె. శరత్, మణిరత్నం, నాగరాజు తదితరులు పాల్గొని కేంద్ర ప్రభుత్వ వ్యతిరేక నినాదాలతో హోరెత్తించారు

## విద్యుత్ కార్మికుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలి

**రేపల్లె, ఏప్రిల్ 1, ప్రభాతవార్త:** విద్యుత్ కార్మికులకు ఆర్థిక ప్రయోజనం చేకూర్చే విధంగా అపరిష్కృతంగా నిలిచిన సమస్యలను తక్షణమే పరిష్కరించాలని యునైటెడ్ ఎలక్ట్రిసిటి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్(సిఐటియు) రాష్ట్ర కన్వీనర్ ముజఫర్ అహ్మద్ డిమాండ్ చేశారు. బుధవారం ఇసుకపల్లి విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ట్రాన్స్‌కో, జెన్‌కో, డిస్కమ్‌లలో పనిచేస్తున్న కార్మికులను విద్యుత్ సంస్థలో విలీనం చేయాలని అన్నారు. వీరి సర్వీస్‌ను క్రమబద్ధీకరించి ఉచిత వైద్య సదుపాయం





పొందేందుకు హెల్త్ కార్డులు మంజూరు చేయాలని కోరారు. ఉద్యోగ విరమణ అనంతరం రూ.10 లక్షలు చెల్లించాలని డిమాండ్ చేశారు. 2019 సంవత్సరం అనంతరం విధులలో చేరిన ఫీల్డ్ అసిస్టెంట్స్‌కు అర్హత ఆధారంగా నైపుణ్యతను గుర్తించి నెలకు రూ.27,953 వేతనాన్ని నిర్ణయించాలని తెలిపారు. ప్రతి 33/11కెవి సబ్‌స్టేషన్‌లో నైట్ వాచ్‌మెన్‌ను నియమించాలని ఆయన సూచించారు. జెన్‌కోలో ఫీజురేటు కార్మికులను మ్యాన్ పవర్ కిందకు మార్చాలన్నారు. ప్రభుత్వం సమస్యలు పరిష్కరించకుంటే భవిష్యత్ కార్యాచరణను నిర్ణయిస్తామని ఆయన స్పష్టం చేశారు. ఈ నెల 8వ తేదీ కడపలో జరిగే యుఇసిడబ్ల్యుయు 3వ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని ప్రచారంలో భాగంగా పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా కార్యదర్శి బి.సురేష్, సిఐటియు బాపట్ల జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్.బాబూరావు, సిఐటియు జిల్లా కోశాధికారి సిహెచ్.మణిలాల్, కాంట్రాక్ట్ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## అర్హులకే ప్రభుత్వ సంక్షేమ పథకాలు : ఆర్డీవో శ్రీదేవి

**రేపల్లె, ఏప్రిల్ 1, ప్రభాతవార్త:**

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులకు మాత్రమే అందుతున్నాయని రేపల్లె ఆర్డీవో బి.శ్రీదేవి చెప్పారు. బుధవారం



మండలంలోని పేటేరులో ఎన్టీఆర్ పెన్షన్ పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ లబ్ధిదారులు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అర్హులకు ఆర్థిక ప్రయోజనం చేకూరేలా అధికారులు సహకరించాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో రేపల్లె నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు అనగాని శివప్రసాద్, తహశీల్దార్ ఎం.శ్రీనివాసరావు, ఎంపిడివో రవిబాబు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పన్నుల వసూళ్ళలో రేపల్లెకు 5వ స్థానం



**రేపల్లె, ఏప్రిల్ 1, ప్రభాతవార్త:** రేపల్లె పురపాలక సంఘంలో 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి రూ.5 కోట్ల 97 లక్షల పన్నులు వసూలు చేయాల్సి ఉండగా రూ.5 కోట్ల 18 లక్షల పన్నులను వసూలు చేసినట్లు మున్సిపల్ కమిషనర్ కె.సాంబశివరావు తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ పన్నుల వసూల్లో రాష్ట్రంలోని 123 పురపాలక సంఘాలను పరిగణలోకి తీసుకుంటే రేపల్లె పురపాలక సంఘం 5వ స్థానంలో నిలిచిందని చెప్పారు. పన్నులు చెల్లింపుకు సహకరించిన పట్టణ ప్రజలకు కమిషనర్ సాంబశివరావు కృతజ్ఞతలు తెలిపారు.

## పెన్షన్ల పంపిణీ సమర్థవంతంగా పూర్తి చేసిన ఉద్యోగులకు సన్మానం

**కర్లపాలెం. ఏప్రిల్ 1. ప్రభాతవార్త:** కర్లపాలెం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో అద్దూరి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో పెన్షన్ల పంపిణీ



కార్యక్రమం విజయవంతంగా నిర్వహించారు. ఉదయం 6 గంటలకు ప్రారంభమైన పెన్షన్ పంపిణీ కార్యక్రమాన్ని అధికారులు సమర్థవంతంగా నిర్వహించి ఉదయం 8 గంటల 30 నిమిషాలకు 100 శాతం పూర్తి చేశారు. నల్లమోతువారిపాలెంలో జూనియర్ అసిస్టెంట్ జ్యోతి, ఎట్రువారిపాలెంలో సిహెచ్ త్రివేణి, విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్ భ్రమరాంబలు పెన్షన్ల పంపిణీని వేగవంతంగా పూర్తి చేయడంతో వారిని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో అద్దూరి శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రజలకు సంక్షేమ పథకాలు సమయానికి అందేలా అధికారులు బాధ్యతతో పనిచేయాలని సూచించారు. సిబ్బంది సమన్వయం, కృషి వల్లే పెన్షన్ పంపిణీ విజయవంతంగా పూర్తయ్యిందని అభినందించారు. కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవోలు శ్రీనివాసరావు, పద్మావతి, పరిపాలన అధికారి రజిని, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## పేద భవన నిర్మాణ కార్మికులకు సాయం

**కర్లపాలెం. ఏప్రిల్ 01. ప్రభాతవార్త:** కర్లపాలెం లోనే పేద భవన నిర్మాణ కార్మికులు ఇరువురికి సాయం చేసినట్లు కర్లపాలెం మండల కార్మిక సంక్షేమ నిధి సంఘం అధ్యక్షులు కోటిరెడ్డి తెలిపారు. బుధవారం మసీదు బజార్ లోనే కాలా, తారక రామానగర్ కాలనీలోనే సామ్రాజ్యం కు నిత్యవసర సరుకులు కూరగాయలు బియ్యాన్ని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కోటిరెడ్డి మాట్లాడుతూ పేద భవన నిర్మాణ కార్మికులకు సాయం చేయాలని ఉద్దేశంతో ఈ



ఏడాది జనవరి నుంచి సేవా కార్యక్రమం చేస్తున్నట్లు తెలిపారు సభ్యుల సహకారంతో ఈ సేవా కార్యక్రమాలు చేపడుతున్నట్లు వివరించారు భవిష్యత్తులో మరింత విస్తృతంగా సభ్యుల సహకారంతో నిర్వహిస్తామన్నారు ఈ కార్యక్రమంలో పిట్టు కాసుల రెడ్డి, కుంచాల రాజశేఖర్ రెడ్డి ,అక్కల నాగిరెడ్డి ,శంషుద్దీన్ ,ఎస్కె సమ్మద్, నాగేశ్వరరావు కుంచాల అంజిరెడ్డి పాల్గొన్నారు

## జైభీమ్ దీక్షలతో ప్రజలలో చైతన్యం

**రేపల్లె, ఏప్రిల్ 1, ప్రభాతవార్త:** సమాజంలో జైభీమ్ దీక్షలతో ప్రజలలో చైతన్యం తీసుకురాగలమని భారత బుద్దిస్ట్ సొసైటీ జిల్లా అధ్యక్షుడు న్యాయవాది దారం సాంబశివరావు చెప్పారు. బుధవారం ప్రపంచ విశ్వ విజ్ఞానఘని భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ స్ఫూర్తితో ఏప్రిల్ 1వ తేదీ నుండి 14వ తేదీ



వరకు అంబేద్కరిస్టులు నిర్వహించే జైభీమ్ దీక్షలను రేపల్లెలోని ఆది ఆంధ్ర నవ బుద్ధిస్ట్ సొసైటీ కార్యాలయంలో ప్రారంభించారు. న్యాయవాది దోవా రమేష్‌రాంజీ, కర్రా ప్రతాప్‌లకు నీలి కండువాలు కప్పి దీక్షాపరులను చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 14 రోజులు విధిగా దీక్షాపరులు పంచశీలను పాటించాలని చెప్పారు. న్యాయవాది రమేష్‌రాంజీ మాట్లాడుతూ రేపల్లె పట్టణంలో తొలిసారి జైభీమ్ దీక్షలను ప్రారంభించామన్నారు. భవిష్యత్‌లో యువతను చైతన్యవంతులను చేసి ఎక్కువ మంది దీక్షలలో పాల్గొనే విధంగా ప్రయత్నిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నవ బుద్ధిస్ట్ సొసైటీ ఉపాధ్యక్షుడు నీలా జోజిబాబు, కోశాధికారి కర్రా బాబూరావు, షెడ్యూల్డ్ కులాల హక్కుల పరిరక్షణ రాష్ట్ర నాయకుడు చెరుకూరి లక్ష్మణరావు, న్యాయవాదులు షేక్ జమీర్ ఆసిఫ్, నల్లూరి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## దళిత క్రైస్తవులను ఎస్సీలుగా గుర్తించాలి

**రేపల్లె, ఏప్రిల్ 1, ప్రభాతవార్త:** దళిత క్రైస్తవులను ఎస్సీలుగా గుర్తించలేమంటూ వెలువరించిన సుప్రీం కోర్టు తీర్పును పున:సమీక్షించాలని వామపక్ష పార్టీల, దళిత నాయకులు బుధవారం పట్టణంలోని అంబేద్కర్ భవన్‌లో నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో డిమాండ్ చేశారు. సుప్రీం కోర్టు తీర్పు రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమని రాజ్యాంగంలోని 15 పరిగణలోకి తీసుకోకుండా



తీర్పు ఇవ్వడం వలన దళితుల హక్కులు దెబ్బతింటాయని సమావేశంలో ఆందోళన వెలుబుచ్చారు. మతం మారినా దళితుల సామాజిక, ఆర్థిక పరిస్థితి మారదన్నారు. దళిత క్రిస్టియన్లను ఎస్సీలుగా గుర్తించాలని తీర్మానించారు. ఈ కార్యక్రమంలో వామపక్ష పార్టీల, దళిత, ఎమ్మార్పీఎస్ నాయకులు దోవా రమేష్‌రాంజీ, సిహెచ్.మణిలాల్, దారం సాంబశివరావు, ఎం.శోభారాణి, కె.విజయ, భాస్కర్, పి.నాగాంజనేయులు, ఎ.బిక్షాలు, కిషోర్, సృజన్, రవి, న్యాయవాదులు ఎం.డి.సయ్యద్ రబ్బాని, ఎం.విజయకుమారి, ఎం.సుబ్బయ్య పాల్గొన్నారు.

## గోవాడలో వైభవంగా కోటి కుంకుమార్చన ,చండీ హోమం

**అమర్తలూరు, ఏప్రిల్ 1, ప్రభాతవార్త :** పవిత్ర చైత్ర మాస పౌర్ణమి ని పురస్కరించుకొని గోవాడ శ్రీ బాల కోటేశ్వర స్వామివారి ఆలయంలో బుధవారం చండీ హోమం, కోటి కుంకుమార్చన, సామూహిక లలితా సహస్రనామ పారాయణం భక్తులు అత్యంత భక్తి శ్రద్ధలతో వైభవంగా నిర్వహించారు. ఆలయ అర్చకులు చావాలి శ్రీధర్ శర్మ స్వామి వారికి అభిషేకాలు అమ్మవారికి ప్రత్యేక పూజ పల్లకి సేవ ఘనంగా నిర్వహించారు. చైత్రమాస పౌర్ణమి రోజున రుద్ర హోమం చేయడం ద్వారా లోక శాంతి కలుగుతాయని ఈ సందర్భంగా పురోహితులు భక్తులకు తెలియజేశారు. అనంతరం అధిక సంఖ్యలో భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ మాజీ చైర్మన్ పావులూరి సుబ్బారావు, ప్రస్తుత చైర్మన్ పావులూరి రమేష్, ఆలయ అధికారి ఎన్ వి ఎస్ వర్మ, జిల్లా ప్రముఖ్ పొన్నపల్లి సత్యనారాయణ, జంజనం హేమ శంకరరావు, చింతల మురళీకృష్ణ ,పదమట వెంకటేశ్వరరావు, మల్లెల కృష్ణమూర్తి, పలు గ్రామాల భజన భక్త సమాజం వారు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## పెన్షన్లు పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న మండల నాయకులు

**చెరుకుపల్లి ,ఏప్రిల్ 1, ప్రభాతవార్త :** ప్రజా సంక్షేమం కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమని మండల పార్టీ అధ్యక్షుడు తాత ఏడుకొండలు అన్నారు. బుధవారం ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రమైన చెరుకుపల్లిలో మండల పార్టీ నాయకులందరూ స్నేహపూర్వకంగా కలుసుకొని పెన్షన్లు పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి ప్రభుత్వం పెన్షన్ మంజూరు ద్వారా లబ్ధించే కురుస్తుందని దీనిలో ఎటువంటి తారతమ్యాలు లేవని పార్టీ సీనియర్ నాయకులు ఏం ఆర్ కె మూర్తి అన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు పూషడపు కుమారస్వామి ,సొంటి సుబ్బయ్య, కందుల వెంకటేశ్వరరావు, దివి శ్రీనివాసరావు, విశ్వంశెట్టి శ్రీను, సాంబయ్య, రత్తయ్య, నాగల పున్నారావు, సొంటికోటయ్య, పలువురు పాల్గొన్నారు.



## నేడు విద్యుత్తు సరఫరాకు అంతరాయం

**రేపల్లె, ఏప్రిల్ 1, ప్రభాతవార్త:** పట్టణంలోని 11 కె.వి మొదటి ఫీడర్‌లో విద్యుత్ మరమ్మతుల కారణంగా గురువారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు రేపల్లె విద్యుత్ శాఖ డిప్యూటీ ఇఇ డి.శ్యామ్ సుధాకరబాబు బుధవారం తెలిపారు. నిజాంపట్నం రోడ్, ఇసుకపల్లి ,బస్టాండ్ సెంటర్, గరువురోడ్డు, ఉప్పూడి రోడ్, ఉప్పూడి పంచాయతీలో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని ఆయన చెప్పారు. విద్యుత్ వినియోగదారులు ,సహకరించాలని ఆయన కోరారు.

## వైభవంగా గాయత్రి దేవి హోమం

**భట్టి ప్రోలు(రేపల్లె), ఏప్రిల్ 1, ప్రభాతవార్త:** భట్టి ప్రోలులోని శ్రీ బాలా త్రిపుర సుందరి సమేత శ్రీ హేమవిరలేశ్వర స్వామి దేవాలయంలో బుధవారం పరాభవ నామ సంవత్సరం చైత్రమాస పౌర్ణమి సందర్భంగా 365వ గాయత్రి హోమం వైభవంగా జరిగింది. ఆటంకాలు తొలగిపోవాలని, కార్యసిద్ధి కలగాలని మహా గణపతి, ఆంజనేయ స్వామికి 108 సార్లు వంతున గాయత్రి మంత్రంతో లోక కళ్యాణం కోరుతూ హోమం చేశారు. ఈ కార్యక్రమంలో కె.వెంకట రామారావు, కె.పద్మావతి, పి.నాగరాజకుమారి, బి.శ్రీవాణి, గాయత్రీ పరివార్ సభ్యులు, బాల త్రిపుర సుందరి మహిళా సమాజం నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.



# విధ్వంసం,స్వార్థరాజకీయాలే జగన్ కు తెలుసు : మంత్రి నాదెండ్ల

**తెనాలి మున్సిపాలిటీ, ఏప్రిల్1,(ప్రభాతవార్త):** విధ్వంసం తిరుగమనం స్వార్థ రాజకీయాలే వైయస్ జగన్ కు తెలుసు అని, స్థానిక శాసనసభ్యులు రాష్ట్ర ఆహార పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు. బుధవారం పట్టణంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ,అమరావతిపై మరోసారి వైసీపీ విషం కక్కిందని,రాష్ట్రం రాజధాని అంశంపై పార్లమెంటులో వైసీపీ తీరు సరికాదన్నారు.

ప్రజాభీష్టాన్ని జగన్ ఎన్నడూ గౌరవించలేదని, రాష్ట్రంలో

అలజడి,అశాంతి నెలకొల్పడమే వైసీపీ లక్ష్యమన్నారు.బెంగళూరులో ఉండే జగన్ కు పవన్ కళ్యాణ్ గురించి మాట్లాడే అర్హత లేదని,జనసేన పార్టీ అమరావతికి కట్టుబడి ఉందన్నారు. ప్రజలకు అవసరమైందిప్రజాభీష్టం మేరకు జరిగేది, ప్రజావసరాలను తీర్చే ఏ ప్రక్రియ జగన్ కు పట్టదని, ప్రాంతాల మధ్య చిచ్చు పెట్టడం, అధికారం కోసం అలజడులు సృష్టించడం మాత్రమే ఆయనకు తెలిసిన పనిఅన్నారు. ఓ బాధ్యతగల పార్టీ అధినేతగా ఆయన ఎప్పుడూ ప్రవర్తించలేదని, రాష్ట్రానికి సంబంధించి అమరావతి రాజధానిగా చట్టంలో గుర్తించే అంశం పార్లమెంటులో చర్చకు వచ్చినపుడు అంతా ఏకమై బలపర్చాలనే కనీస ఇంగితాన్ని వైసీపీ ప్రజాప్రతినిధులు పార్లమెంటులో మరిచిపోయార్తని మంత్రి నాదెండ్ల మనోహర్ స్పష్టం చేశారు. రాష్ట్ర విభజన సమయంలో తన స్వలాభం, అధికార కాంక్షతో వ్యవహరించిన మాదిరిగానే నేడు రాష్ట్ర రాజధాని విషయంలో కూడా జగన్ తన స్వార్థపూరిత ఆలోచనలని బయటపెట్టారని చెప్పారు. వైసీపీ అమరావతిపై మొదటి నుంచి విషం కక్కుతోందని,రాజధానిగా అమరావతిని గర్వించేలా రూపొందిస్తున్న తరుణంలో మరోసారి వైసీపీ తన నైజాన్ని బయటపెట్టుకుందన్నారు. అమరావతి సింగపూర్ తరహాలో ఉండాలనే బలమైన కాంక్షతో గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు ద్వారా డిజైన్లు, మాస్టర్ ప్లాన్ వంటివి అంతర్జాతీయ సంస్థలతో తయారు చేయిస్తున్నారు. ప్రజలు అద్భుతమైన అవకాశాన్ని జగన్ కు ఇచ్చినపుడు అయిదేళ్లలో పరిపాలన చేతకాక, అమరావతిని అంగుళం కూడా ముందుకు తీసుకెళ్లడం ఇష్టం లేక మూడు రాజధానులు అంటూ నాటకం ఆడారు. తుగ్లక్ నిర్ణయాలు తీసుకున్నారు.



అయిదేళ్లూ విధ్వంసమే సృష్టించారని,

ప్రజాజీవితంలో రాష్ట్ర ప్రజలు వైసీపీ ఓ గొప్ప అవకాశాన్ని ఇచ్చారని,దాన్ని వారు విధ్వంసం కోసం వినియోగించుకున్నారన్నారు.పాలనను ప్రజావేదిక కూల్చివేతతో మొదలుపెట్టారని,2014 రాష్ట్ర విభజన తర్వాత అమరావతిని రాజధానిగా కొనసాగించిన అప్పటి తెలుగుదేశం ప్రభుత్వ స్ఫూర్తిని, తర్వాత వచ్చిన వైసీపీ నాయకులు ముందుకు తీసుకెళ్లలేకపోయారని,ప్రజలను, పెట్టుబడిదారులను బెదిరించేలా, సంస్థలను వెళ్లగొట్టేలా పాలించారన్నారు. అమరావతి రైతుల్ని, మహిళల్ని తీవ్రంగా అవమానించారని, దుర్మార్గంగా ముందుకు వెళ్లారన్నారు.అప్పటి వైసీపీ విధానాలు, ప్రవర్తనతోనే నేడు విభజన చట్టంలో రాజధానిపై మార్పు తీసుకువచ్చే అగత్యం పట్టిందన్నారు.ప్రెస్ మీట్ అవ్వగానే బెంగళూరు వెళ్లేదెవరు?రాజధాని విషయం మాట్లాడేటపుడు వ్యక్తిగత దూషణలు, విమర్శలు చేయకూడదనే విషయాన్ని జగన్ మరిచిపోయారని,ప్రతిసారీ హైదరాబాద్ కు ముఖ్యమంత్రి ,ఉప ముఖ్యమంత్రి ఎందుకు వెళ్తున్నారని జగన్ అర్థం లేకుండా మాట్లాడుతున్నారన్నారు.ఉమ్మడి రాష్ట్రంలో హైదరాబాద్ రాజధానిగా ఉండేది. రాష్ట్రం విడిపోయిన తర్వాత కూడా 10 సంవత్సరాలు ఉమ్మడి రాజధానిగా హైదరాబాద్ ఉందని,మా కుటుంబాలకు సంబంధించి వృత్తిగతంగా, వ్యక్తిగతంగానూ హైదరాబాద్ తో ఉన్న అనుబంధం దృష్ట్యా మేం హైదరాబాద్ వెళితే తప్పు ఏముంది? ప్రెస్ మీట్ అయిపోగానే బెంగళూరులో వాలిపోయే జగన్ దీని గురించి మాట్లాడటం హాస్యస్పదంగా ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి చెందిన ఓ కీలకమైన బిల్లు తీసుకొచ్చినపుడు అంతా ఐక్యంగా గళం వినిపిస్తే ఎంతో బాగుండేది. కానీ వైసీపీ నాయకుడు ఓట్లు కోసం, విద్వేషాలను రెచ్చగొట్టాలనే కుట్రతో, పైశాచిక ఆనందం కోసం రాజధాని మీద మళ్లీ విషం చిమ్మడం మొదలుపెట్టారన్నారు.

జనసేన పార్టీ అమరావతికి కట్టుబడి ఉందని,కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ప్రధాని నరేంద్ర మోదీ రాజధాని అమరావతి పునర్నిర్మాణ పనులకు వచ్చారని,సుమారు రూ.50 వేల కోట్లతో పనులు వేగంగా జరుగుతున్నాయన్నారు. జగన్ తన దుర్మార్గమైన ఆలోచనలు మానుకోవాలని,మళ్లీ తాము వస్తే ఏదో చేస్తామనే బెదిరింపులు, నీచమైన మాటలు ఆపాలన్నారు. రాజధాని మీద చట్టంలో మార్పు చేసినందుకు ప్రధాని నరేంద్ర మోదీ కి, కేంద్ర ప్రభుత్వానికి జనసేన పార్టీ తరఫున నుంచి ప్రత్యేకంగా కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలిపుతున్నామన్నారు. అమరావతి నిర్మాణానికి, అమరావతి రాష్ట్ర అభివృద్ధికి మూలకేంద్రంగా చేయడానికి జనసేన పార్టీ సంపూర్ణంగా సహకరిస్తుందన్నారు.

# మాలల ను చంపడానికి ప్రయత్నం చేసి తీవ్రంగా దాడులు చేయించిన వారిని అరెస్ట్ చేయాలి

## దళిత బహుజన పార్టీ డిమాండ్

**గుంటూరు విద్య,ఏప్రిల్ 1,ప్రభాతవార్త :** ఆకివీడు లో మాల కుల గ్రామ దేవత దేవాలయం ను కూల్చివేత కు పాల్పడి.. అడ్డుకున్న మాలలు పైన దారుణం గా జనసేన బీజేపీ టీడీపీ నాయకులు అనుచరులు చేత దాడిచేయడమే కాకుండా మత విద్వేషాలు సృష్టించి శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తున్న రఘురామకృష్ణరాజు పైన దేశ ద్రోహం, ఎస్సి. ఎస్టీ. అత్యయత్నం కింద కేసులు నమోదు చేసి అరెస్ట్ చేయడానికి రాష్ట్ర గవర్నర్ చర్యలు చేపట్టాలని

దళిత బహుజన పార్టీ జాతీయ అధ్యక్షులు వడ్లమూరి. కృష్ణ స్వరూప్ విజ్ఞప్తి చేసారు. ఈ మేరకు మీడియా కు ఒక ప్రెస్ నోట్ విడుదల చేసారు. రఘురామకృవీష్ణరాజు ను శాసన సభ్యత్వం నుండి భర్తరఫ్ చేయాలనీ రాష్ట్ర ప్రభుత్వం సీఎం చంద్రబాబు నాయుడు లను డిమాండ్ చేసారు. 50 మంది మాలలు పైన అక్రమంగా కేసులు పెట్టి అరెస్ట్ చేసారని, వారిని తక్షణమే విడుదల చేయాలనీ, కేసులు బేషరత గా ఎత్తివేయాలని చంద్రబాబు ప్రభుత్వం ను డిమాండ్ చేసారు. వంద సంవత్సరాలు గా మాల కుల దైవం గోంతేలమ్మ గుడి ని కూల్చి వాటి స్థానం లో శ్రీరాముని విగ్రహాలు పెట్టడం సరైనది కాదన్నారు. దళితుల ఆత్మగౌరవం పైన దాడులు చేస్తున్న కూటమి పార్టీ ల నేతలను కట్టడం చేయకపోతే దళితుల ప్రతిఘటన తప్పదన్నారు. ఈ దాడులు వెనుక ఆర్ఎస్ఎస్ హస్తం ఉన్నదని ఆరోపణలు చేసారు.350 దళితుల ఇళ్ల ను రఘురామ్కృష్ణ ్నరాజు కూల్చివేత చేసారని ఆరోపించారు. ఏప్రిల్ 10 వ తేదిన జాతీయ మానవ హక్కుల కమిషన్ లో విచారణ ఉన్నదని కృష్ణ స్వరూప్ తెలిపారు. త్వరలో మాల బాధితుల ప్రాంతం ను పార్టీ కేంద్ర కమిటీ బృందం ఆధ్వర్యంలో కృష్ణ స్వరూప్ తెలిపారు.

# నేతన్నల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం:మద్దిరాల గంగాధర్



**అమరావతి,ఏప్రిల్1,ప్రభాతవార్త :** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం చేనేత సంక్షేమమే ధ్యేయంగా అడుగులు వేస్తోంది. హ్యాండ్ లూమ్ కు 200 యూనిట్లు, పవర్ లూమ్ కు 500 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తును అందిస్తూ కార్మికులపై కరెంటు బిల్లుల భారాన్ని తగ్గిస్తున్నాము. చేనేత బిడ్డల కష్టాలను గుర్తించి, వారి సమస్యలను పరిష్కరించడంలో లోకేష్ ప్రత్యేక చొరవ చూపారు.రాష్ట్రవ్యాప్తంగా 1,04,488 (93,000 మగ్గాలు, 11488 పవర్ లూమ్) కుటుంబాలకు ఏటా సుమారు ..150 కోట్ల ఆర్థిక వెసులుబాటు కలుగుతుంది. దీనిద్వారా ఒక్కో చేనేత కుటుంబానికి ఏడాదికి రూ.8,640, ఒక్కో పవర్ లూమ్ యూనిట్లకు ఏడాదికి రూ.21,600 ఆదా అవుతుంది. రాష్ట్రంలోని చేనేత సోదరులకు దీని ద్వారా ప్రత్యక్ష లబ్ధి చేకూరనుంది. నేతన్నల సంక్షేమమే మా కూటమి ప్రభుత్వ ధ్యేయం.ఇచ్చిన మాట ప్రకారం మీ ఆర్థిక పురోభివృద్ధికి మా ప్రభుత్వం ఎల్లప్పుడూ తోడుంటుందని మద్దిరాల అన్నారు .

# సత్తెనపల్లి బార్ అసోసియేషన్ అధ్యక్షునిగా గంగూరి

## -వరుసగా మూడవసారి నియామకం

**సత్తెనపల్లి, ఏప్రిల్ 1, ప్రభాతవార్త:** సత్తెనపల్లి బార్ అసోసియేషన్ కార్యవర్గ ఎన్నికలు ఎంతో ప్రతిష్టాత్మకంగా జరిగాయి. ఈ ఎన్నికల్లో అధ్యక్షుడిగా గంగూరి అజయ్ కుమార్ 64 ఓట్ల ఆధిక్యత తో విజయం సాధించారు. మొత్తం 168 ఓట్లు కు గాను 152 ఓట్లు పోల్ అవ్వగా, గంగూరి అజయ్ కుమార్ తమ ప్రత్యర్థి పూదోట రాజు పై 64 ఓట్లు మెజారిటీతో ఘన విజయం సాధించారు.ఈ బార్



అసోసియేషన్ అధ్యక్షుడు గా గంగూరి అజయ్ కుమార్ వరుసగా మూడవ సారీ ఘన విజయం సాధించారు.ఉపాధ్యక్షులుగా గుజ్జర్లపూడి సురేష్ తమ ప్రత్యర్థి పాపారావు పై 60 ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు.సహాయ కార్యదర్శి గా కాశిమాల మార్క్ తమ ప్రత్యర్థి పూర్ణచంద్రరావు పై 13 ఓట్ల ఆధిక్యత తో గెలుపొందారు.ఎన్నికల అధికారులు గా గుజ్జర్లపూడి మార్క్ రావు, ఈ. ఏడుకొండలు,షేక్ నాగూర్ బాబు లు వ్యవహరించారు.మొత్తం 168 ఓట్లు ఉండగా 152 ఓట్లు పోలయినట్లు ఎన్నికల అధికారి గుజ్జర్లపూడి మార్క్ రావు తెలియజేసారు. ఈ బార్ అసోసియేషన్ ఎన్నికల సందర్భంగా పట్టణ సిఐ నరహరి నాగమల్లేశ్వరరావు, ఎస్ ఐ లు పవన్ కుమార్, జి. రాజశేఖర్ ఆధ్వర్యంలో తమ సిబ్బంది తో ఎన్నికల ప్రక్రియ సజావుగా నిర్వహించారు.నూతనంగా ఎన్నికైన కార్యవర్గానికి ఎన్నికల అధికారులు, తోటి న్యాయవాదులు అభినందనలు తెలియజేశారు.

# బోటిక్ రంగంలో అందెవేసిన చేయి భ్రమరాంబ

**సత్తెనపల్లి, ఏప్రిల్ 1, ప్రభాతవార్త:** రోజు రోజుకు ఫ్యాషన్ రంగం కొత్త పుంతలు తొక్కుతున్న నేపథ్యంలో చిన్నపట్టణంలో నివసిస్తున్న బీసీ సామాజిక వర్గానికి చెందిన మహిళా సరికొండ భ్రమరాంబ బోటిక్ రంగంలో అందెవేసిన చెయి లా రాణిస్తూ పలువురికి ఆదర్శంగా నిలుస్తున్నారని లోక్ జనశక్తి పార్టీ (రామ్ విలాస్ ) పల్నాడు జిల్లా అధ్యక్షులు, న్యాయవాది



జొన్నలగడ్డ విజయ్ కుమార్ పేర్కొన్నారు. బోటిక్ రంగంలో రాణిస్తున్న సరికొండ భ్రమరాంబ ను పల్నాడు జిల్లా సత్తెనపల్లిలో పార్టీ జిల్లా కార్యాలయంలో బుధవారం సాయంత్రం జరిగిన సన్మాన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఉగాది పురస్కారాల్లో భాగంగా హైదరాబాద్ కు చెందిన కీర్తి ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో రవీంద్ర భారతి లో సరికొండ భ్రమరాంబకు కేంద్ర మాజీ మంత్రి వేణుగోపాల చారి, ప్రముఖ జ్యోతిష్య పండితులు దైవజ్ఞ శర్మ చేతుల మీదగా రెండ్రోజులు క్రితం బంగారు నంది ఉత్తమ పురస్కారం అవార్డు పొందారని చెప్పారు. రెండు తెలుగు రాష్ట్రాల్లో ఈ అవార్డు పొందిన మొట్ట మొదటి మహిళ ని అది కూడా మన సత్తెనపల్లి వాసి కావటం మనకెంతో గర్వకారణమని ఆయన కొనియాడారు. కేవలం పది వరకు చదువుకొని టైలరింగ్ వృత్తి లో మెలుకువలు నేర్చుకొని ఫ్యాషన్ రంగంలో రాణిస్తూ పదిమందికి ఉపాధి కల్పిస్తున్నారని ఆయన చెప్పారు. నేటి మహిళా యువత ఇటువంటి వారిని ఆదర్శంగా తీసుకొని ఆయా రంగాల్లో నిష్ణాతులు కావాలని ఆయన సూచించారు. పార్టీ జాతీయ అధ్యక్షులు, కేంద్ర మంత్రి చిరాగ్ పాశ్వాన్, రాష్ట్ర అధ్యక్షులు చందోలు సత్యనారాయణ లు మహిళల పురోభివృద్ధికి ఎప్పుడూ అండగా ఉంటారని ఆయన తెలిపారు. అనంతరం ఆమెను పలువురు దుశ్శాలువా, పూలమాలతో ఘనంగా సన్మానించి రాజ్యాంగం నిర్మాత డాక్టర్. బి.ఆర్. అంబేడ్కర్ జీవిత చరిత్ర పుస్తకాలను అందజేశారు. కార్యక్రమంలో టైలరింగ్ అసోసియేషన్ పల్నాడు జిల్లా అధ్యక్షులు జవ్వంగుల సుబ్బారావు, పట్టణ అధ్యక్షులు షేక్ సైదా, నాయకులు షేక్ ఖాసీం పీరా, రెడ్డిగూడెం సైదా, సరికొండ రవి రాజు, రాళ్లబండి బ్రహ్మ రాజు, షేక్. సుభాని ( మొబైల్ మెకానిక్), సుభాని( ఆటోమొబైల్ ), కె.రాబర్ట్, డి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేదలకు భోజనం ప్యాకెట్ల పంపిణీ

**సత్తెనపల్లి, ఏప్రిల్ 1, ప్రభాతవార్త:** సత్తెనపల్లి పట్టణంలోని ప్రభుత్వ వైద్యశాలలో బుధవారం మధ్యాహ్నం భరతమాత అన్నప్రసాద వితరణ పథకం 785 వ రోజు పద్మశాలి బహోత్తమ రాష్ట్ర నాయకులు రంగా సురేష్ తమ్ముడు కుమారుడు చైతన్య యొక్క పుట్టినరోజు సందర్భంగా వీరియొక్క ఆర్థిక సహాయంతో డాక్టర్ కరుణాకర్ చేతులమీదుగా భోజన ప్యాకెట్లను నిరుపేద రోగులకు అందించారు. కార్యక్రమంలో పిజియోథెరపి సత్తెనపల్లి ప్రభుత్వ వైద్యశాల పిజియోథెరపీ డాక్టర్ కరుణాకర్ మాట్లాడుతూ, దివ్వెల సేవలు ఎనలేనివని కొనియాడారు. దివ్వెల శ్రీనివాసరావు మాట్లాడుతూ ఈనాటి దాతలకు మరియు, కుటుంబ సభ్యులకు హృదయ పూర్వక ధన్యవాదములు తెలిపారు.



# దోమల నియంత్రనకు డ్రోన్ల ద్వారా యాంటీ లార్వా ఆపరేషన్

## నగర కమిషనర్ కె.మయూర్ అశోక్


**గుంటూరు కార్పొరేషన్, ఏప్రిల్ 1 (ప్రభాతవార్త) :** దోమల వల్ల వర్షాకాలంలో సంక్రమించే వ్యాధుల నివారణకు ముందస్తు చర్యల్లో భాగంగా డ్రోన్ ల ద్వారా యాంటీ లార్వా ఆపరేషన్లను నగరంలో వార్డ్ ల వారీగా సిద్ధం చేసిన యాక్షన్ ప్లాన్ విస్తృతంగా చేపట్టాలని నగర కమిషనర్



కె.మయూర్ అశోక్ సిఎంఒహెచ్ ని ఆదేశించారు. బుధవారం నగర పాలక సంస్థ ప్రధాన కార్యాలయంలో కమిషనర్ ఛాంబర్ లో సిఎంఒహెచ్, బయాలజిస్ట్, మారుత్ డ్రోన్స్ ప్రతినిధులతో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన సమావేశంలో దోమల నివారణకు తీసుకోవాల్సిన ముందస్తు చర్యల పై చర్చించి కమిషనర్ తగు ఆదేశాలు జారీ చేశారు. తొలుత డ్రోన్ల సామర్థ్యం, ఫ్యూయల్ కెపాసిటీ, పనితీరుని అడిగి తెలుసుకొన్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా దోమల ద్వారా వ్యాపించే వ్యాధులను నివారించుటలో భాగంగా దోమలు,వాటి లార్వాని అరికట్టుటకు రాష్ట్ర ప్రభుత్వం పైలెట్ ప్రాజెక్ట్ గా తొలుత 7 కార్పొరేషన్లలో యాంటి లార్వా యాక్టివిటీస్ నిర్వహించుటకు మారుత్ డ్రోన్స్ కు ఏజెన్సీ కేటాయించిందని తెలిపారు. సదరు ఏజెన్సీ నగరంలో మురుగు నీరు నిలువ ఉన్న ఖాళీ స్థలాలు, చెరువులు, కుంటల్లో డ్రోన్స్ ద్వారా యాంటి లార్వా మందును స్ప్రే చేసి, దోమలను నివారించడం జరుగుతుందన్నారు. ఇప్పటికే నగరంలో 13 ప్రాంతాల్లో మస్కిటో ట్రాప్ మిషన్లను ఏర్పాటు చేశారని, 6 ప్రాంతాలలో మస్కిటో సెన్సార్లను ఏర్పాటు చేశారన్నారు. ఏటుకూరు ప్రాంతంలో డ్రోన్స్ ద్వారా యాంటి లార్వల్ యాక్టివిటీస్ ను ట్రయిల్ రన్ కూడా విజయవంతంగా నిర్వహించారని తెలిపారు.నగరంలో ఏ ఏ ప్రాంతాలలో దోమలు అధికంగా ఉంటాయో గుర్తించి ఆయా ప్రాంతాలలో యాంటి లార్వాల్ యాక్టివిటీస్ నిర్వహించుటకు యాక్షన్ ప్లాన్ కూడా సిద్ధం చేశారన్నారు. డ్రోన్ టీం నగరంలోని అన్ని ప్రాంతాలలో యాంటి లార్వల్ యాక్టివిటీస్ ను నిర్వహించాలని, సదరు పనులను సిఎంఒహెచ్, బయాలజిస్ట్ లు క్షేత్ర స్థాయిలో పర్యవేక్షి స్తూ రోజువారీ కార్యక్రమ నివేదికను తమకు అందించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో సియంఒహెచ్ డాక్టర్ శాంతి కళ, బయాలజిస్ట్ శేషయ్య, మారుత్ డ్రోన్స్ ప్రతినిధి శ్రావణ్ కుమార్ పాల్గొన్నారు.

# పదవ తరగతి జవాబు పత్రాల మూల్యాంకన కేంద్రాన్ని పరిశీలించిన పాఠశాల విద్యాశాఖ ఆర్జెడి

**గుంటూరు విద్య.ఏప్రిల్ 1, ప్రభాతవార్త :** ఈనెల 6 తేదీ నుండి గుంటూరు నల్ల చెరువు మహావీర్ మెమోరియల్ జూనియర్ కాలేజీలో జరిగే పదో తరగతి జవాబు పత్రాల మూల్యాంకన కేంద్రాన్ని గుంటూరు పాఠశాల విద్య ప్రాంతీయ సంయుక్త సంచాలకులు బి లింగేశ్వర్ రెడ్డి, గుంటూరు జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ షేక్ సలీం బాషా తో కలిసి పరిశీలన చేశారు. ఈ సందర్భంగా మూల్యాంకన కేంద్రంలో ఏర్పాట్ల విషయంలో రాజీ పడవద్దని, వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకొని మంచినీటి సౌకర్యము ఎక్కువగా కల్పించాలని, మహిళా ఉపాధ్యాయుల టాయిలెట్స్ మరియు వసతుల విషయంలో ఎటువంటి రాజీ పడవద్దు అని, శానిటేషన్ సిబ్బందిని అందుబాటులో ఉండే విధంగా చూసుకోవాలని, నిరంతరము విద్యుత్ సరఫరా జరిగేలా చూసుకోవాలని, ప్రతి రూములో ఫ్యాన్లు ఏర్పాటు చేయాలని,మూల్యాంకనం కొరకు వచ్చిన ఏ ఒక్కరు



ఇబ్బంది పడకుండా చూసుకోవాలని జిల్లా విద్యాశాఖ అధికారిని, ప్రభుత్వ పరీక్షల విభాగము అసిస్టెంట్ కమిషనర్ కే వెంకటరెడ్డి లకు సూచించారు. ఎటువంటి సమస్యలకు తావు లేకుండా చూసుకోవాలని అన్నారు. అనంతరం ఇదే ప్రాంగణంలో డైట్ సెట్ కి సంబంధించిన గోడపత్రికలను ఆవిష్కరించి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డి ఈ ఈ సెట్2026 ను **https://cse.ap.gov.in, https://apdeecet.apcfss.in** వెబ్సైట్ ద్వారా వివరాలు తెలుసుకొని తమ తమ దరఖాస్తులు చేసుకోవాలని అన్నారు ఈ సమావేశంలో డి సి ఈ బి సెక్రటరీ ఏ తిరుమలేష్, మండల విద్యాశాఖ అధికారి విజయభాస్కర్, డైట్ లెక్చరర్ శ్రీవై శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు

# ఏఎన్‌యులో బడ్జెట్ కేటాయింపులు ఇలా

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, ఏప్రిల్1, ప్రభాతవార్త:** ఏఎన్‌యులో పలు విభాగాలకు, నిర్మాణాలకు నిధులను కేటాయించేందుకు నిర్ణయించారు. విదేశీ విద్యార్థులనఉ ఆకర్షించేందుకు రూ.1.25కోట్లు, అధ్యాపకులకు, పరిశోధకులకు, అనఉబంధ కళాశాలలకు అవార్డులకు రూ.77లక్షలు, అకడమిక్ ఎగ్జిబిషన్‌కు రూ.40లక్షలు, సెమినార్లు/వర్క్‌షాపులకు రూ.1.05కోట్లు, లైబ్రరీలో జర్నల్స్, పిరియాడికల్స్ వంటివాటికి రూ.95లక్షలు, రీసెర్చ్ పబ్లికేషన్, పేటెంట్‌లకు రూ.33లక్షలు, విభిన్న ప్రతిభావంతుల క్యాష్ అవార్డులకు రూ.2.50లక్షలు, ఉమెన్ స్టడీస్, సిఎస్ఆర్, కెఎస్ మూర్తి సెంటర్, పూలే సెంటర్, అంబేద్కర్ చైర్, జగ్జీవన్ రాం చైర్, గాంధియన్ స్టడీస్‌లకు రూ.50లక్షలు, ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న బాలుర వసతిగృహం,బాలికల హాస్టల్‌కు రూ.4కోట్లు, ఐకానిక్ టవర్ నిర్మాణంకు రూ. 20కోట్లు, ఎంబిఏ ఐబి పై అంతస్థుకు రూ.2కోట్లు, కంప్యూటర్ సైన్స్ బిల్డింగ్ జి ప్లస్ 1కు రూ.5కోట్లు, కొత్తగా ఇంజనీరింగ్ బాలుర వసతిగృహం నిర్మాణంకు రూ.8కోట్లు కేటాయింపులు జరిపారు. రాష్ట్ర ప్రభుత్వం అందించే బ్లాక్ గ్రాంట్‌ను రూ.95.76 కోట్ల నుంచి రూ. 197కోట్లకు పెంచాలకి అప్పీల్ చేయనున్నారు. వీటికి అకడమిక్ సెనేట్ ఆమోదం తెలిపింది.

# నేటికి అంతంకాని కులవివక్ష

## - ఎస్సీ కమీషన్ చైర్మన్ కె.ఎస్.జవహర్

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, ఏప్రిల్1, ప్రభాతవార్త:** 75ఏళ్ళ స్వతంత్ర దేశంలో నేటికీ కూడా కుల వివక్షత అంతకాలేదని ఎస్సీ కమీషన్ చైర్మన్ కె.శామ్యూల్ జవహర్ అన్నారు. వర్సిటీలోని బాబూ జగ్జీవన్ రాం చైర్ ఆధ్వర్యంలో బాబూ జగ్జీవన్ రామ్ 118వ జయంతి వేడుకలు నిర్వహించారు. ముందుగా చైర్ విభాగంలో, జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం జరిగిన సభకు చైర్ ప్రొఫెసర్ ఆచార్య పి.జె.రత్నాకర్ అధ్యక్షత వహించారు. ఆయన తన నివేదికలో బాబూ జగ్జీవన్ రామ్ చైర్ అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. న్యూఢిల్లీలోని జగ్జీవన్ రామ్ ఫౌండేషన్ సహకారంతో ఎంఒయు కుదుర్చుకున్నట్లు పేర్కొన్నారు. ఏఎన్‌యులో తమ పట్ల ఇప్పటికీ వివక్షత కొనసాగుతుందని వాపోయారు. ముఖ్యఅతిధిగా పాల్గొన్న కె.ఎస్.జవహర్ మాట్లాడుతూ నేడు పట్టణాలలో కుల వివక్ష లేదనే భావనలో వాస్తవం లేదన్నారు. రిజర్వేషన్ ఫలాలు అందజేయడంలో జగ్జీవన్ రామ్ సిద్ధాంతాలను మనం స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. ఎస్సీ కులం కాబట్టే ఎస్సీ కమీషన్ చైర్మన్‌కు సైతం కొన్ని పనుల్లో తనకు ఇబ్బందులు ఎదురయ్యాయని గుర్తుచేశారు. వీసీ ఆచార్య గంగాధరరావు మాట్లాడుతూ జగ్జీవన్ రామ్ తెచ్చిన సంస్కరణలు ఇప్పటికీ




ఆదర్శనీయమన్నారు. ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య సురేష్‌కుమార్, అంబేద్కర్ చైర్ ప్రొఫెసర్ ఆచార్య అశోక్‌కుమార్, నూటా అధ్యక్షుడు ఆచార్య బ్రహ్మాజీరావు, పూలే చైర్ కోఆర్డినేటర్ ఆచార్య త్రిమూర్తిరావులు మాట్లాడారు. విభాగం సిబ్బంది, ఉద్యోగులు, పరిశోధకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# పదవీకాలం ముగియనున్న సర్పంచులకు ఘనంగా సన్మానం

**మంగళగిరి, ఏప్రిల్ 2, ప్రభాతవార్త:** మంగళగిరి నియోజకవర్గంలోని దుగ్గిరాల మండలం సర్పంచుల పదవీ కాలం ముగియనున్న నేపథ్యంలో వారిని మంగళగిరి నియోజవర్గ



కార్యాలయంలో సత్కరించిన వైఎస్ఆర్సిపి నియోజకవర్గం సమన్వయకర్త దొంతిరెడ్డి వేమారెడ్డి, నియోజకవర్గం పరిశీలకులు మదన్మోహన్, దుగ్గిరాల మండలం రేవేంద్రపాడు, మోరంపూడి, కె.ఆర్ కొండూరు, తుమ్మపూడి, వీర్లపాలెం గ్రామ సర్పంచ్‌లకు ఘన సన్మానం జరిగింది. పలుకూరి మేరిమ్మ రేవేంద్రపాడు ఈత్తడి రమేష్ మోరంపూడి ఉన్నం ఝాన్సీ కొండూరు అజిజున్తు మ్మపూడి బోళ్ళ శ్రీనివాస్ రెడ్డి వీర్లపాలెం ఘనంగా సన్మానించడం జరిగింది. ఈసందర్భంగా మీడియాతో వేమారెడ్డి మాట్లాడుతూ.... గత ఐదు సంవత్సరాలలో సర్పంచులుగా ఎన్నికై ప్రజల మధ్య ఉన్న నాయకులకు, రేపటితో వాళ్ళ కాల పరిమితి ముగియనుంది. అందుకే వాళ్లని మంగళగిరి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ కార్యాలయానికి పిలిచి సన్మానం చేయడం జరిగిందని అన్నారు.ఇక్కడికి అందర్నీ పిలిచి సర్పంచ్ లు అయితేనే గ్రామానికి నాయకులు కాదని, ప్రతి ఒక్కరు కూడా కాల పరిమితి ముగిసినా కూడా. గ్రామాల్లో నాయకత్వం వహించి ప్రజల సమస్యలు నా దగ్గరకు తీసుకురండి, నేను తప్పకుండా తీరుస్తాను అనే భరోసా ఇచ్చారు. వాళ్ళందర్నీ సత్కరించడమే ఈరోజు ప్రధాన అంశమని చెప్పారు. మన మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి అధికారంలోకి వస్తే పల్లెలు పట్టణాలుగా మారుతున్నాయని చెప్పారు.తాము చెప్పిందే చేసి చూపిస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో దుగ్గిరాల మండల పార్టీ అధ్యక్షులు తాడిబోయిన శివగోపయ్య తో పాటు నాయకులు షేక్ జానీ బాషా, పి.సామ్యూల్, రాజేష్, హెచ్.అశోక్ కుమార్ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని దిగ్విజయం చేశారు.

# క్రైమ్ నియంత్రణలో ప్రతిభ

## మంగళగిరి డీఎస్పీకి డీజీపీ డెస్క్ బ్రోంజ్ మెడల్

**మంగళగిరి, ఏప్రిల్ 1, ప్రభాతవార్త :** గుంటూరు జిల్లా ఎస్పీ కార్యాలయంలో గురువారం నిర్వహించిన క్రైమ్ మీటింగ్‌లో నేర నియంత్రణ, కేసుల పరిష్కారంపై సమగ్ర సమీక్ష చేపట్టారు. జిల్లా వ్యాప్తంగా నమోదైన కేసుల పురోగతి, పెండింగ్ కేసుల పరిష్కారం, దర్యాప్తు స్థితిగతులపై అధికారులు చర్చించారు...క్రైమ్ మీటింగ్ అనంతరం ఉత్తమ ప్రతిభ కనబరిచిన పోలీసు అధికారులను సత్కరించారు. జిల్లాలోని పలువురికి డీజీపీ బ్రోంజ్ మెడల్, అవార్డులతో పాటు కమండేషన్ సర్టిఫికెట్లు ప్రదానం చేశారు.ఈ సందర్భంగా మంగళగిరి డీఎస్పీ సిహెచ్ మురళీకృష్ణకు డీజీపీ డెస్క్ బ్రోంజ్ మెడల్‌తో పాటు కమండేషన్ సర్టిఫికెట్ అందజేశారు. ఆయన తన పరిధిలో కేసులను వేగవంతంగా, సమర్థవంతంగా పరిష్కరించడం వల్ల ఈ గౌరవం లభించినట్లు అధికారులు తెలిపారు.అవార్డు గ్రహీతలను ఉన్నతాధికారులు అభినందిస్తూ, ప్రజల భద్రత కోసం ఇదే ఉత్సాహంతో సేవలు కొనసాగించాలని సూచించారు.



